01ATP05_01ATP05.qxd 05-12-2022 PM 11:21 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 06 డిసెంబర్ 2022 పేజీలు : 04

# కర్నూలులో నిర్వహించిన గర్జన సభ అట్టర్‌ప్లాప్

- రాయలసీమ ద్రోహి జగన్ మోహన్‌రెడ్డి
- పరిశ్రమలు ఏమి తీసుకొచ్చావు..
- అనంతలో లా కాలేజ్ రద్దు చేస్తున్నారు
- మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

మాట్లాడుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

కర్నూలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహించిన రాయలసీమ గర్జన సభ అట్టర్‌ప్లాప్ అయింది. సభకు విద్యార్థులు, ప్రజలు వచ్చిన సభ ప్రారంభంకాకనే వెళ్లిపోయారని సభ చాలా చప్పగా సాగింది. రాయలసీమకు మూడున్నర సంవత్సరాల్లో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదని రాయలసీమ ద్రోహి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని టిడిపి రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యులు , మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. సోమవారం అనంతపూర్‌నగరంలోని టిడిపి జిల్లాకార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి విధి విధానాలు సక్రమంగా లేవని గత ప్రభుత్వంలో చేసిన పథకాలకు నీరుగార్చి కొత్తపథకాలు అమలు చేస్తున్నానని చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. టీడీపీలో అమలు చేసిన పథకాలకు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తూట్లు పొడిచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒక నియంతలా, డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారని హిట్లర్, ముసోలినిలా వ్యవహరించి చరిత్ర హీనుడుగా నిలిపోవాలన్నది జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం న్నారు. ప్రజలకు మంచి చేసి, ప్రజలను మెప్పించి మంచి పరిపాలన దక్షులుగా పేరు తెచ్చుకోవాలి కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదన్నారు. రాయలసీమ ప్రాంత వాసులైన తండ్రి కొడుకులు రాయలసీమకు ఏమి చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి నందమూరి తారక రామారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రామారావు మానస పుత్రిక అయిన హంద్రీనీవా తెలుగు గంగ ప్రాజెక్టులను తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమకు పుష్కలంగానీరు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మద్రాస్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధాని ఉన్నప్పుడు కర్నూలును రెండవ రాజధానిగా చేయాలని ఎందుకు రాజశేఖర్‌రెడ్డి అడగలేకపోయారని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ మిగతా 4 లో

# కర్నూలులో కదం తొక్కిన సీమ వాసులు

- జగన్నాథ గట్టుపైనే హైకోర్టు నిర్మించి తీరుతామని స్పష్టం
- సీమ గర్జనకు సంపూర్ణ మద్దతిచ్చిన వైసీపీ ప్రజాప్రతినిధులు
- బహిరంగ సభ ఫుల్ సక్సెస్
- అనంత నుంచి తరలి వెళ్లిన నేతలు

అభివాదం చేస్తున్న వైకాపా రాయలసీమ ప్రజా ప్రతినిధులు

కార్యక్రమానికి హాజరైన వైకాపా నాయకులు, కార్యకర్తలు, ప్రజలు

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

తరతరాలుగా రాయలసీమకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ, ఈ ప్రాంత అభివృద్ధి, కర్నూలులో న్యాయ రాజధాని ఏర్పాటు కోసం సీమ వాసులు నినదించారు. సోమవారం కర్నూలులోని ఎస్టీ, బిసి, కాలేజీ గ్రౌండ్‌లో రాయలసీమ జెఎసి నేతలతో ఏర్పాటు చేసిన సీమ గర్జన బహిరంగ సభకు సీమప్రజలు భారీగా తరలి వచ్చారు. ఈ సభకు వైఎస్ఆర్‌సిపి మంత్రులు, ఆ పార్టీ రాయలసీమ ప్రజా ప్రతినిధులు మద్దతు ఇచ్చి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉద్యమకారులు నారాసుర భూతం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. రాయలసీమ ద్రోహి చంద్రబాబు అంటూ నినాదాలు చేశారు. తమది ఆరంభ శూరత్వం కాదని, ఈ ఉద్యమం రాయలసీమకు న్యాయం జరిగే వరకూ అంతం కాదని, ఇది ఆరంభమని వికేంద్రీకరణను వ్యతిరేకించే పార్టీలు, శక్తులను హెచ్చరించారు. ఇకపై త్యాగాలు.. కాదు హక్కుల కోసం పోరాటాలు కొనసాగిస్తామని, హైకోర్టు సాధించే వరకు ఉద్యమిస్తామని సభలో నేతలు స్పష్టం చేశారు. కర్నూలులో న్యాయ రాజధానిఏర్పాటు చేయాలని, శ్రీభాగ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాయలసీమ న్యాయం చేస్తే ఈ ప్రాంతం నుంచి ముఖ్యమంత్రులుగా ఎంపికైన దివంగతుల ఆత్మలు శాంతిస్తాయన్నారు. మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌మాట్లాడుతూ.. చంద్రబాబు సూటిగా అడుగుతున్నా.. కర్నూలులో హైకోర్టు పెట్టడానికి నీకు ఇష్టం ఉందా.. లేదా అని చెప్పాలని ప్రశ్నించారు. ఇక తాము లా యూనివర్సిటీ రాయలసీమలో ఏర్పాటుచేస్తామని, కర్నూలులో న్యాయ రాజధానిని అన్ని ప్రాంతాల వారికి అనుకూలంగా, బాగా కనిపించేలా జగన్నాథ గట్టుపై నిర్మిస్తామని ప్రకటించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చిన ముఖ్యమంత్రులతోపాటు 14 సంవత్సరాల ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు కూడా ఒక్క హైదరాబాద్ తప్ప, ఇంక ఏ ప్రాంతాన్ని అభివృద్ధి చేయలేకపోయారని విమర్శించారు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలు సమాన అభివృద్ధికోసం వికేంద్రీకరణ సిద్ధాంతాన్ని సీఎం జగన్ ప్రజల ముందుకు తెచ్చారన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ.. హైకోర్టును కర్నూలులో ఏర్పాటు చేయడం వల్ల ఇటు కర్ణాటక, తెలంగాణ తదితర ప్రాంతాలతో కనెక్టివిటి పెరుగుతోందన్నారు. ఇక్కడ జాతీయ రహదారులతోపాటు కర్నూలులో విమానాశ్రయం కూడా ఉండటం వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బ ంది ఉండదని, అభివృద్ధికి మార్గం మరింత సులువవుతుందన్నారు. హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ మాట్లాడుతూ..న్యాయ రాజధాని కర్నూలులో ఏర్పాటు చేయడానికి చంద్రబాబు అంగీకరించకపోతే ఆయనకు రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. జేఏసి అధ్యక్షులు మిగతా 4 లో

# సంకల్ప సిద్ధి పేరుతో ప్రజలకు కుచ్చు టోపీ

## - 40 కోట్లు పైగానే టోకరా - కూపి లాగుతున్న పోలీసులు

**అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో**

అత్యాశకు పోయి.. ఆశ దోశ అప్పడం.. వడ అన్న చందంగా సంకల్ప సిద్ధి మోసం తయారైంది. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తిసిన వారితో పెట్టుబడి పెట్టించండి. మీకు రెట్టింపు డబ్బులు బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన్.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజ నాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ధి ఉచ్చులో పడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధితులు లబోదిబో మంటున్నారు. కళ్యాణదుర్గంలో 3వేలకుపైగా బాధితులు నిలువునా మునిగి.. మా వద్ద పెట్టుబడి పెట్టండి.. తెలిసిన వారితో పెట్టుబడి పెట్టించండి.. మీకు రెట్టింపు డబ్బులు.. బంగారం.. స్థలాలు.. ఎర్రచందనం వృక్షాలు.. కమిషన్.. బహుమతులు.. నిత్యావసరాలు.. ఇలా ఎన్నెన్నో ప్రయోజనాలు.. అని వల విసిరారు. అయ్యవార్ల దగ్గరి నుంచి ఆటో డ్రైవర్ల వరకూ అందరూ ఆ మాటలను నమ్మారు. సంకల్ప్ సిద్ధి ఉచ్చులోపడి ఒక్క కళ్యాణదుర్గం ప్రాంతంలోనే ఏకంగా రూ.40 కోట్లు పోగొట్టుకున్నారని బాధితులు వాపోతున్నారు. ఆ సంస్థ బోర్డు తిప్పేయడంతో వందల మంది బాధితులు లబోదిబోమంటున్నారు. కొందరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మరికొందరు అవమానాన్ని దిగమింగుకుని.. గుంభనంగా ఉన్నారు. సంకల్ప సిద్ధి ఈ మార్ట్ డెబ్బకు పేద, మధ్య తరగతి వారు ఏళ్ల తరబడి కష్టపడి సంపాదించిన సొమ్మును రోజుల వ్యవధిలో కోల్పోయారు. ఇప్పుడు ఎక్కడ చూసినా.. ఆ చైన లింక్ మోసం గురించే చర్చ జరుగుతోంది. బాధితులను కదిలిస్తే కన్నీరు కనిపిస్తోంది.

బాధితులు

ఇలా మొదలైంది..

సంకల్ప్ సిద్ధి ఈ-మార్ట్ ప్రైవేట్ లిమిటెడ్.. కళ్యాణదుర్గంలో ఓ ఉపాధ్యాయుడి ద్వారా తొలి అడుగు వేసింది. ఆయన దీన్ని తెరమీదకు తెచ్చాడు. మొదట మరో ఉపాధ్యాయుడికి వషయం చెప్పాడు. ఆయన పట్టణంలో పలువురికి అవగాహన కల్పించే పని పెట్టుకున్నాడు. మరో ఉపాధ్యాయుడు వీరికి తోడయ్యాడు. చివరికి ముగ్గురూ ఏకమయ్యారు. మీరు డబ్బులు కట్టండి.. మాదీ గ్యారెంటీ. కావాలంటే ప్రామిసరీ నోట్ రాసిస్తాం .. అని నమ్మించారు. అంతే.. ఒక్కొక్కరు పెట్టుబడి పెట్టడం ప్రారంభించారు. ఆ తర్వాత అనంతపురం నుంచి ఆ సంస్థ ప్రతినిధులు ముగ్గురు కళ్యాణదుర్గానికి వచ్చారు. ఆ ఉపాధ్యాయుల ఇళ్లల్లో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులే నమ్మిపెట్టుబడులు పెట్టడంతో మిగిలిన వర్గాల వారు ఎగబడ్డారు. వేలాది మంది రూ.కోట్లు కట్టారు. ఆ సంస్థ యాప్‌లో సొమ్ము చూసుకుని ఊహల్లో తేలిపోయారు. నవంబరు 23న యాప్ స్తంభించి. ఆ సంస్థ బోర్డు తిప్పేసింది. దీంతో ఒక్క సారిగా కలకలం మొదలైంది. తమకు భరోసా ఇచ్చిన ఆ ఉపాధ్యాయుల ఇళ్ల వద్దకు బాధజతులు క్యూ కట్టారు. డబ్బులు కట్టిందేది మీకే కదా..? మా డబ్బులు మాకు ఇవ్వండి.. అని నిలదీశారు. దీంతో భయపడిన ఆ ఉపాధ్యాయులు.. బాధజతులందరినీ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి ఫిర్యాదు చేయించారు. ఈ నెల ఒకటో తేదీ రాత్రి ఏకంగా 127 మంది సంతకాలు చేసి, తాము ఎంతెంత చెల్లించింది రాసి.. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో 3వేల మందికి పైగా బాధితులు ఉన్నారని సమాచారం. వీరి నుంచి రూ.40 కోట్లకుపైగా వసూలు చేశారని తెలిసింది.

**ఇలా ఎరవేశారు..**

స్కీమ్-1 : సంకల్ప్ సిద్ధి మార్ట్‌లో రూ.1000 డిపాజిట్ చేస్తే.. ఈ రోజు రూ.10 కమిషన, నెలలోపు రూ.300 విలువ చేసే కిరణం సరుకులు ఆన్‌లైన ద్వారా పొందవచ్చు.

స్కీమ్-2 : రూ.లక్ష డిపాజిట్ చేస్తే రోజుకు రూ.1000 ప్రకారం 300 రోజుల్లో రూ.3 లక్షలు ఇస్తామన్నారు. తన మిగతా 4 లో

# ఎట్టకేలకు శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష నోటిఫికేషన్ రద్దు

## మరొక సారి ఇన్‌ఛార్జ్ డీఈవో తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్
## త్వరలో రీ నోటిఫికేషన్ విడుదల చేస్తామని కలెక్టర్ హామీ
## హర్షం వ్యక్తం చేస్తున్న ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు

వార్త ప్రభావం

సమగ్రశిక్ష నోటిఫికేషన్‌లో ఆ పోస్టు మాయం...!
విద్యాశాఖ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయుల
ఇటీవల వార్త దినపత్రికలో ప్రచురితం అయిన కథనాలు

వార్త
అర్థరహితంగా సమగ్రశిక్ష పోస్టుల భర్తీకి ప్రయత్నం?

**అనంతపురం న్యూటౌన్, కొత్తచెరువు, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్షలోని ఖాళీ పోస్టులకు విడుదల అయిన నోటిఫికేషన్‌ని జిల్లా కలెక్టర్ సోమవారం రద్దు చేశారు. ఇన్‌చార్జ్ డీఈవో తీరుపై మరొక సారి అసంతృప్తి వ్యక్తం చేస్తూ...త్వరలో రీ నోటిఫికేషన్‌ని విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇవ్వడంతో ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి అనంతపురం సమగ్రశిక్షలోని 14 ఖాళీ పోస్టులకు అప్పటి డిపిసి, ప్రస్తుత ఏపిసి నవంబర్ 1వ తేదీ నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. కానీ శ్రీ సత్యసాయి జిల్లా ఇన్‌చార్జ్ డీఈవో (ధర్మవరం డీవైఈవో) ఉన్నతాధికారులపై ఒత్తిడి చేసి ఆ ఉమ్మడి జిల్లా నోటిఫికేషన్‌ని రద్దు చేయించింది. అంతే కాకుండా శ్రీ సత్యసాయి జిల్లాలోని పది ఖాళీ పోస్టులకు తానే నోటిఫికేషన్ ఇచ్చుకోనేలా జిల్లా కలెక్టర్‌ను సైతం తప్పుదావ పట్టించింది. అప్పుడు కలెక్టర్ అనంతపురం జిల్లాలో సీనియర్ డీఈవో వున్నారని, అతనే పోస్టుల అన్ని పోస్టులను భర్తీ చేసి మనకు పంపుతారులేనని, ఈ పోస్టుల భర్తీలో ఒత్తిళ్లు కూడా వస్తాయని, ఇవి అవసరమా? అని ఆ ఇన్‌ఛార్జ్ డీఈవోకి చెప్పడం జరిగింది. అయినా కూడా కలెక్టర్ మాటలను పట్టించుకోకుండా పక్కదారి పట్టించి ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టును మినహాయించి మిగిలిన 9 పోస్టులకు మాత్రమే గత నెల 14న నోటిఫికేషన్‌ని విడుదల చేసింది. ఆ నోటఫికేషన్‌పైన సమగ్రశిక్ష నోటిఫికేషన్‌లో ఆ పోస్టు మాయం...! అనే శీర్షికతో నవంబర్ 6న వార్త దినపత్రికలో కథనం కూడా ప్రచురితం అయింది. అంతే కాకుండా నోటిఫికేషన్ చూపించని ప్లానింగ్ కోఆర్డినేటర్ పోస్టులోకి ఇదీ వరకు ఆ పోస్టులో పని చేసి దాదాపు నెలన్నర క్రితం రిలీవ్ అయిన సోమందేపల్లి మండలంలోని ఓ హైస్కూల్ హెచ్ఎంని తీసుకుంటామని కలెక్టర్‌ని పక్కదారి పట్టించి ఉన్నతాధికారులకు మిగతా 4 లో

# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

## -శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ బంసత్ కుమార్ దృశ్యం

**శ్రీసత్యసాయి జిల్లా, డిసెంబర్ 05, ప్రభాతవార్త ప్రతినిధి:**

స్పందన ఫిర్యాదు దారుల అర్జీల పరిష్కారం లో అధికారులు ఏమాత్రం జాప్యం తగదని సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్ కుమార్ సూచించారు. సోమవారం పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వివిధ సమస్యలపై విచ్చేసిన ప్రజల నుండి 130 అర్జీలను కలెక్టర్ తో పాటు ఇన్‌చార్జ్ డిఆర్ఓ బాగ్యరేఖ వివిధ శాఖల అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, గ్రీవెన్స్ అర్జీలు రీ ఓపెన్ క్యాటరిగిలో రాకుండా నాణ్యమైన పరిష్కారం అందించాలన్నారు. అర్జీలను పరిష్కరించిన వెంటనే ఫోటో తీసి నవశకం పోర్టల్ నందు అప్‌లోడ్ చేయాలన్నారు. ఈ విషయాన్ని పదే పదే చెబుతున్నా కొందరు అధికారులు స్పందిచడం లేదని, అలాంటి వారిపై ఇక నుండి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

**ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చేయండి :** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలైన రైతుభరోసా కేంద్రాలు, సచివాలయాలు, విలేజ్ హెల్త్ క్లీనిక్ తదితర వాటిని డిసెంబర్ మాసంలోపు పూర్తి చేయాలని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. అధికారులు నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. వివిధ కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను కౌంటర్ ఫైల్ వేయాలని తహశీల్దార్‌లను మిగతా 3 లో

# ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్‌ది మరోమాట

- ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్న వైసీపీ ప్రభుత్వం
- జగన్‌ది నియంతృత్వ పాలన
- రాయలసీమకు తండ్రి కొడుకులు ఏం చేశారు
- మూడున్నర సంవత్సరాల్లో ఒక్క ప్రాజెక్టు అయినా పూర్తి చేశారా..?
- మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఘాటైన వ్యాఖ్యలు

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

**అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త**

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలాగా మాట్లాడడం అధికారంఓలకి వచ్చే సరికి మరోలాగా మాట్లాడడం అలవాటు అయిపోయింది. గతంలో ప్రతిపక్ష నేతగాఉన్న జగన్‌మోహన్‌రెడ్డి అమారవతే రాజధానిఉండాలంటూ అసెంబ్లీలో ప్రతిపాదనలు పెడితే అప్పుడు అమరావతిరాజధాని ఉండాలంటూ ఒప్పుకున్నారు. అయితే జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మూడు రాజధానులు ఉండాలని చెప్పడం చూస్తుంటే ఆయన అవివేకానికి నిదర్శనమని, ప్రస్తుతం ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతున్నారని, అనంతపురం అర్బన్ టిడిపి ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే వైకుంఠం ప్రభాకర్‌చౌదరి పేర్కొన్నారు. సోమవారం అనంతపూర్ నగరంలోని టిడిపినియోజకవర్గ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్‌చౌదరిమాట్లాడుతూ.. జగన్‌మోహన్‌రెడ్డి విధి విధానాలు సక్రమంగా లేవని గత ప్రభుత్వంలో చేసిన పథకాలకు నీరుగార్చి కొత్తపథకాలు అమలు చేస్తున్నానని చెబుతూ ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. టీడీపీలో అమలు చేసిన పథకాలకు వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి తూట్లు పొడిచారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఒక నియంతలా, డిక్టేటర్‌లా వ్యవహరిస్తున్నారని హిట్లర్, ముసోలినిలా వ్యవహరించి చరిత్ర హీనుడుగా నిలిపోవాలన్నది జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యం న్నారు. ప్రజలకు మంచి చేసి, ప్రజలను మెప్పించి మంచి పరిపాలన దక్షులుగా పేరు తెచ్చుకోవాలి కానీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసేలా ఉండకూడదన్నారు. రాయలసీమ ప్రాంత వాసులైన తండ్రి కొడుకులు రాయలసీమకు ఏమి చేశారో చెప్పాలన్నారు. రాయలసీమ ప్రాంతానికి నందమూరి తారక రామారావు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. రామారావు మానస పుత్రిక అయిన హంద్రీనీవా తెలుగు గంగ ప్రాజెక్టులను తీసుకొచ్చారన్నారు. చంద్రబాబు నాయుడు హంద్రీనీవా పనులను పూర్తి చేసి రాయలసీమకు పుష్కలంగానీరు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో మద్రాస్ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్‌కు హైదరాబాద్ రాజధాని ఉన్నప్పుడు కర్నూలును రెండవ రాజధానిగా చేయాలని ఎందుకు రాజశేఖర్‌రెడ్డి అడగలేకపోయారని ప్రశ్నించారు. కర్నూలులో హైకోర్టు బెంచ్ పెడతామని జగన్‌మోహన్‌రెడ్డి చెప్పారని ఎవరు కాదన్నారని హైకోర్టు బెంచ్ కాకుండా హైకోర్టే పెట్టండని ఇందుకు తాము వ్యతిరేకులం కాదన్నాను. అవసరమైతే సుప్రీంకోర్టు బెంచ్ కర్నూలుకు తీసుకువచ్చిన తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. జిల్లాలో గతంలో చంద్రబాబునాయుడు సారథ్యంలో కియా పరిశ్రమను అనంతకు మిగతా 4 లో

# పెన్నానదిలో అక్రమంగా ఇసుకను తరలించిన వారిని అరెస్టు చేయాలి

- వంకరాజుకాల్వ ఇసుక రీచ్‌ను పరిశీలించిన పెరుమాళ్ళ - సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రం

ఇసుక రీచ్‌ను పరిశీలిస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.,సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేస్తున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి.

**పామిడి, డిసెంబర్ 05 ప్రభాతవార్త**

మండల పరిదిలోని వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు లేకుండా ప్రభుత్వ నిబందనలకు విరుద్ధంగా ఇసుకను అక్రమంగా తరలించిన ఇసుకాసురులపై కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని ఇదేక్రమంలో అక్కడి యంత్రాలు, ట్రిప్పర్లును సీజ్ చేసి రూ.కోట్లాది ప్రజాధనాన్ని రికవరీ చేయాలని తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెన్నానది పరివాహక ప్రాంతంలోని అక్రవ ఇసుక రవాణా రీచ్‌ను సోమవారం సాయంత్రం వంకరాజుకాల్వ గ్రామస్థులు, రైతులతో కలిసి పరిశీలించిన టిడిపి సీనియర్ నాయకులు, పిజేఆర్ ట్రస్టు వ్యవస్థాపకులు పెరుమాళ్ళ జీవానందరెడ్డి విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ పెన్నానదిలో వేల టన్నుల ఇసును తోడేసి అక్రమ రవాణా ద్వార సొమ్ము చేసుకున్న వారిపై అధికారయంత్రాంగం ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో ప్రభుత్వం ఇక్కడి ప్రాంతంలో ఇసుక రీచ్‌ను మంజూరు చేసిందని సంబందిత గుత్తేదారు ప్రభుత్వ నిబందనలను పాతరేసి ఇసుకను యథేశ్చగా తరలించటంతో గ్రామస్థులు, రైతులతో కలిసి రీచ్ సమీపంలో ఊట కాలువలు, త్రాగునీటి పథకాలకు సంబందించిన బోర్లు ఉండటంతో ఇసుకను తరలించటం ద్వార అటు త్రాగునీరు ఇటు సాగునీటికి ఇబ్బందులు తలెత్తి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతుందని మార్చిలో పట్టణంలో ర్యాలీని చేపట్టి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి హైకోర్టును ఆశ్రయించటం జరిగిందన్నారు. దీంతో వంకరాజుకాల్వ పెన్నానది పరివాహక ప్రాంతంలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇసుక రీచ్‌ను నిలిపివేస్తూ ఏప్రిల్‌లో హైకోర్టు స్టే ఇచ్చిందన్నారు. హైకోర్టు స్టేను బేఖాతారు చేసిన కొందరు ఇసుకాసురులు ఎలాంటి అనుమతులు లేకున్నప్పటికీ ఇదివరకు గుత్తేదారుకు సంబందించిన వే బిల్లులను పెట్టుకుని అక్కడి ఇసుకను తోడేసి ట్రిప్పర్ల ద్వార వేలాది టన్నుల ఇసుకను ఇతర రాష్ట్రాలకు తరలించటానికి మిగతా 4 లో

## వంట ఏజెన్సీలకు మెనూ చార్జీలు పెంచండి

తహశీల్దారుకు మెమొరాండం అందిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : మండల పరిధిలోని వంటల ఏజెన్సీ నిర్వహకులు సోమవారం స్పందన కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం పథకం ప్రధాన కార్యదర్శి సిఐటియు నాగమణి ఆధ్వర్యంలో తహశీల్దారు శ్రీనివాసులుకు రాతపూర్వకమైన మెమోరాండం అందజేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలోల విద్యాభ్యాసం పొందుతున్న బాలబాలికలకు 40 పాఠశాలల్లో 200 మంది కార్మికులు మధ్యాహ్న భోజనపథకం అమలు చేస్తున్నారని, 2015 సంవత్సరం నాటి మెనూ రేట్లు ఇప్పటి వరకు అలాగే ఉన్నాయని 2022 సంవత్సరం రోజు రేట్ల ప్రకారం మెనూ చార్జీలు పెంచాలని ప్రతి ఒక్కరికీ గౌరవ వేతనం రోజుకు 300 రూపాయలు అందజేయాలని, యూనిఫాం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం వంట ఏజెన్సీ మధ్యాహ్న భోజన పథకం కొత్త పద్ధతిలో ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, వాటి వల్ల విద్యార్థులకు ఉపయోగం ఉందో లేదో తెలియదు కానీ వంట ఏజెన్సీలకు కొత్త కష్టాలు వచ్చాయని వారు ఆరోపించారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని వంట ఏజెన్సీలకు గౌరవ వేతనం మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వంట ఏజెన్సీ నిర్వహకులు సుంకమ్మ, శాంతమ్మ, వన్నూరుస్వామి, భాస్కర్, వారితోపాటు సిఐటియు మండల నాయకులు హమాలీ పెన్నయ్య, ఓబులేసు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు ఇంటర్వ్యూలు

వాలంటీర్లకు ఇంటర్వ్యూ చేస్తున్న కమిషనర్

రాయదుర్గం , డిసెంబర్ 5 ప్రభాతవార్త : పురపాలక సంఘం పరిధిలో సచివాలయాల్లో ఖాళీగా ఉన్న ఏడు వార్డు వాలంటీర్ల పోస్టులకు 32 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాయదుర్గం మునిసిపల్ కమిషనర్ దివాకర్ వాలంటీర్ల నియామకం కోసం వాలంటీర్లకు ఇంటర్వ్యూ చేశారు. ఈ ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకున్న 32 మందిలో 20 మంది వాలంటీర్లను ఇంటర్వ్యూలకు హాజరైనట్లు కమిషనర్ తెలిపారు.

## విభిన్న ప్రతిభావంతుల రక్తదాన శిభిరంను విజయవంతం చేయండి మండల సమైఖ్య

బ్రహ్మసముద్రం డిశంబర్ 05 ప్రభాతవార్త, : ఈ నెల 09 తేధీన బ్రహ్మసముద్రం మండల కేంద్రంలో విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిభిరం ఏర్పాటుచేయు కార్యక్రమంను విజయవంతం చేయాలని బాలాజీ మండల సమైఖ్య సభ్యులు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రతి బిభిన్నవంతులు ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమంకు హాజరై కార్యక్రమంను విజయవంతరం చేయాలని తెలిపారు

## 2023-24 గ్రామపంఛాయితీ అభివృద్ధి ప్రణాలికపై మండలస్థాయి శిక్షణతరగతులు

బ్రహ్మసముద్ర ం డిశంబర్ 05 ప్రభాతవార్త, : 2023-24 సంవత్సరం కుగాను మండల అభివృద్ధి ప్రణాలికపై మండలస్థాయి శిక్షణాతరగతులు 03 డిశంబర్ నుండి 14 డిశంబర్ తేదీవరకు మండల అభివృద్ధిపై శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్టు ఎంపిడీఓ వెంకట్‌నాయుడు ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. 08 తేదీన మండలస్థాయి అధికారులు, జడ్‌పిటీసి, ఎంపిటీసి, సర్పంచ్‌లు, పంఛాయితీ కార్యదర్శులు అందరు. 09 తేదీన డిజిటల్, వెల్ఫర్, విధ్యాసహాయకులు, ఇంజినీరింగ్, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వెర్‌లు అందరు. 13 తేదీన ఎయన్‌యంలు, మహిళా పోలీస్, అగ్రికల్చర్, హార్టికల్చర్, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్, వెలుగు సీసిలు అందరు ఈ శిక్షణా కార్యక్రమంకు హాజరుకావాలని తెలిపారు

## అభినందన సమావేశం

గెలుపొందిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : శ్రీ సరస్వతి విద్యాపీఠం, అనంతపురం సమితి ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల స్పోర్ట్స్ మీట్ ఆదివారం ఆర్ట్స్ కాలేజ్ మైదానంలో జరిగింది. ఇందులో శ్రీ సరస్వతి విద్యామందిరం, కళ్యాణదుర్గం విద్యార్థులు సబ్ జూనియర్స్ విభాగంలో ఖోఖోలో పాల్గొని రాయలసీమ స్థాయిలో ద్వితీయ బహుమతి సాధజంచి పాఠశాలకు ఖ్యాతి తెచ్చారు. కళ్యాణదుర్గం కేంద్రంగా ఇటీవలే నవంబర్ 13న జరిగిన డివిజన్‌స్థాయి పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచారు. అలాగే డిసెంబర్ 24, 25 తేదీలలో హిందూపురం కేంద్రంగా జరుగు రాష్ట్రస్థాయి ఆడేందుకు అర్హత సాధించారు. ఈ సందర్భంగాప్రధానాచార్యులు కరణం తిరుమల రావు, కమిటీ సభ్యులు విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయిలో గెలుపు సాధించాలని ఆకాంక్షించారు. ఇందుకు కషి చేసిన శారీరక్ ప్రముఖ్ ఎర్రిస్వామి, మంజుళ మాతాజీని ప్రశంసించారు.

## ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

ఆరోగ్యకేంద్రం వారు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 5 ప్రభాతవార్త : స్థానికప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం ప్రపంచ ఎయిడ్స్ దినవంని డా. కార్తిక్‌రెడ్డి, డా.ప్రియాంక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమంలో స్వచ్ఛ లైంగిక సంబంధాలు, రక్తమార్పిడిల నుంచి, ఎయిడ్స్ సోకిన తల్లి నుంచి బిడ్డకు సంక్రమిస్తుందని, వచ్చిన వారికి తెలియజేశారు. దీనిని అరికట్టడానికి మీరు చెడు అలవాట్లకు బానిసలైన యువతకు పాటించకుండా ఈ ఎయిడ్స్ సోకుతుందని తెలిపారు. ఎయిడ్స్ వచ్చిన వారికి పరీక్షలు చేసి ఎఎన్‌ఆర్‌ఐటి సూదుల ద్వారా చికిత్స పొందవచ్చని తెలిపారు. అందులో భాగంగా టివి, క్షయవాధులకు సంబంధించిన జాగ్రత్తలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రమణ, విజయ్‌కుమార్, మాస్ డైరెక్టర్ లక్ష్మి, నాగేంద్రప్ప, ఆశావర్కర్లు, నర్సులు తదితరులు పాల్గొన్నారు.

## ఎద్దుల బండి టమోటా బొలెరో ఢీ.. ఎద్దు మృతి

ప్రమాదం జరిగిన దృశ్యం

బెలుగుప్ప, డిసెంబర్ 5 ప్రభాతవార్త : మండల పరిధిలో కాలవ పల్లి గ్రామానికి చెందిన భవాని (20) ఉదయం 5.45 గంటలకు ఎద్దుల బండితో పొలం పనులకు వెళ్తూ ఉండగా అక్కడి నుంచి టమోటా బొలెరో వేగంతో ఢీ కొనడంతో పెన్నానది బ్రిడ్జిపై ఎద్దు మృతిచెందింది. భవానికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఆమెను 108కు సమాచారం అందించి చికిత్స నిమిత్తం అనంతపురం ఆరోగ్య కేంద్రానికి తరలించారు. డ్రైవర్ నిర్లక్ష్య కారణంగానే ఈ ప్రమాదం చోటు చేసుకుందని తెలిపారు. వారికి న్యాయం చేయాలని కోరుతున్నారు.

## భక్తి శ్రద్ధలతో హనుమాన్ రథోత్సవం

బొమ్మనహాళ్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : మండలపరిధిలోని నేమకల్లు గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షే త్రమైన ఆంజినేయస్వామి ఆలయంలో సోమవారం హనుమాన్ రథోత్సవం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. స్వామివారికి సువర్ణకిరీటం, వెండి కవచం అలంకరించి వేద మంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అభిషేకాలు నిర్వహించినట్లు ఆలయ ఈవో శ్రీనివాసులు తెలిపారు. అనంతరం స్వామివారి ప్రతిమను ముత్యాలపల్లకిలో మేళతాళాలతో ఊరేగించినట్లు ఆలయ పెద్దలు తెలిపారు. స్వామి దర్శనార్థమై వచ్చిన భక్తులకు ఆలయంలో అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు సర్పంచు పరమేశ్వర తెలిపారు. ఈ కార్యక్రమంలో అన్నదాన కమిటీ చైర్మన్ రామాంజినేయులు, మాజీ ధర్మకర్తలు వన్నూరుస్వామి, శాంతయ్య, గ్రామస్తులు జగన్, వసిగిరి, ఆలయ సిబ్బంది ఓబన్న తదితరులు పాల్గొన్నారు.

## సచివాలయంలో సంప్రదించాలి

డి.హిరేహాళ్ డిసెంబరు 5 ప్రభాతవార్త : సోమలాపురం పంచాయతీలో పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి వర్గాల్లో ఇల్లు లేని కుటుంబాల వారు పక్కాఇల్లుకోసం సచివాలయ, వలంటీర్లను సంద్రించాలని సర్పంచు సుదర్శన్ రెడ్డి తెలిపారు. సోమవారం ఆయన డి.హిరేహాళ్ మండలం సోమలాపురం గ్రామ సచివాలయంలో ఓ ప్రకటన ద్వారా లబ్ది దారులకు తెలిపి నట్లు విలేకరులకు చెప్పారు. అర్హులందరు దరఖాస్తు చేసుకోవాలని దరఖాసుకు పొజీషన్ సర్టిఫికెట్, జాబ్‌కార్డ్, అర్హులైన దరఖాస్తు దారులు బార్య, భర్తల ఆదార్ కార్డు, బియ్యం కార్డు, బ్యాంక్ అకౌంట్ ( ఖాతా) పుస్తకం, ఫోటోలు, స్థలం ఉండి పొజీషన్ సర్టిఫికెట్ లేకపోతే దాని కోసం ఆదార్‌కార్డుతో నకళ్ళు జతపరచి దరఖాస్తుతో వలంటీర్లు, సచివాలయ ఇంజనీర్లను కలువాలని ఆయన పంచాయతీ పరిధిలోని లబ్ది దారులకు సూచించారు.

## గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్లు నాంది

సిసి రోడ్డును ప్రారంభిస్తున్న నాయకులు

డి.హిరేహాళ్ డిసెంబరు 5 ప్రభాతవార్త : గడప గడపకు మన ప్రభుత్వం నిధులతో గ్రామాల అభివృద్ధికి సిసి రోడ్లు నాందిగా నిలుస్తాయని డి.హిరేహాళ్ మండల వైకాపా కన్వీనర్ వనూకనరుస్వామి తెలిపారు. సోమవారం ఆయన డి.హిరేహాళ్ మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామంలో సర్పంచు బోయ మల్లికార్జునతో కలసి సిసి రోడ్డుకు భూమి పూజచేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడప గడపకు కార్యక్రమంను నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి సిఎం సూచనల మేరకు సంపూర్ణంగా చేయడం జరగింది. దీంతో అభివృద్ధి కార్యక్రమాలకు సిఎం డి.హిరేహాళ్ మంలంలో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తి అయిన పంచాయతీలకు సిఎం ఇచ్చిన మాట ప్రకారం రూ.20లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా సర్పంచు మాట్లాడుతూ నిధుల మంజూరుకు సహకరించిన ఎంపీపీ పవిత్రకు నిధులు మంజూరుకు కారకులైన ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పంచాయతీ అభివృద్ధికి కృషి చేసి అభివృద్ధి పనులు పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు గాదిలింగ, గ్రామస్థులు మహేష్, గోవిందు, శీను పాల్గొన్నారు.

## లింగ వివక్షత వద్దు

లింగ వివక్షిత పై మానవహారం చేస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ డిసెంబరు 5 ప్రభాతవార్త : లింగ వివక్షత విడనాడి అసమానతల తారతమ్యం లేకుండ అందరు ముందుకు సాగాలని వక్తలు పిలుపు నిచ్చారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో సర్పంచు గంగప్పఆధ్వర్యంలో వెలుగుసంస్థ లింగవివక్షత ముగింపు కార్యక్రమంలో సమావేశం, మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు, మురడి ఆంజనేయస్వామి ఆలయ మాజీ ధర్మకర్త పద్మనాభరెడ్డి పాల్గొని ప్రసంగింస్తూ మన మందరం మానవులం ఇది ఆ భగవంతుడు మన కిచ్చిన వరం ఇదిగమనించి మసలుకోవాలని ఆయనసూచించారు. ముందుగా ఆడ-మొగ అన్న వ్యత్యాసం లేకుండ అందరం ముందుకు సాగాలని బాల్య వివాహాలకు, బాలికలపై లైంగిక వేదింపులకు స్వస్థి పలకాలని ఆయన తెలిపారు. వెలుగు ఏపీఎం శివప్రసాద్ మాట్లాడుతూ గర్భిణిలకు లింగనిర్ధారణ కోసం స్కాన్ చేయించి వివక్షత చూపరాదని మహిళలపై జరిగే దౌర్జన్యాలకు ముగింపు పలకాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సోమనాథ్, మహిళా పోలీస్ శాంతి, అనిమేటర్లు బసవరాజు, రంగప్ప, మహిళ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బిసిల అణచివేత లక్ష్యంగా జగన్‌పాలన

ర్యాలీ నిర్వహిస్తున్న తేదేపా నాయకులు

గోరంట్ల, డిసెంబర్ 5 ప్రభాతవార్త : బిసిలకు జరుగుతున్న అన్యాయం గురించి మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం పట్టణంలో బస్టాండ్ నుండి ర్యాలీ చేస్తూ స్థానిక తహశీల్దార్ కార్యాలయంకు చేరుకుని తహశీల్దార్ రంగనాయకులుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, బికె పార్థసారథి ఆదేశాల మేరకు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అంటూ రాష్ట్రంలో బిసిలకు బిసిలచే అణిచివేత కార్యక్రమం జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నాడని రాష్ట్ర జనాభాలో 50 శాతంపైగా వున్న వెనుబడిన తరగతులకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత దాడులు దౌర్జన్యాలు, అక్రమ కేసులు తప్ప బిసిలకు ఒరిగిందేమిలేదన్నారు. బడ్జెట్ కేటాయింపు, నామినేటెడ్ పదవుల్లో, బిసి కార్పోరేషన్‌లో ఏ ఒక్కటి ఇచ్చిన పాపానపోలేదన్నారు. సంక్షేమాన్ని మంటగలిపిన ఘనత జగన్‌రెడ్డిదేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి గిరిధర్‌గౌడ్, మండల ప్రదాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు కురుమాల జయరాం, జిల్లా కార్యదర్శి బీరే వేణుగోపాల్, మైనార్టీ కార్యదర్శి అజంతుల్లా, బోయ రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు బెల్లాలచెరువు చంద్ర, టిఎన్‌టియుసి ప్రధాన కార్యదర్శి దేవాంగం శ్రీనివాసులు, తెలుగుయువత నరేష్‌యాదవ్, బాలకృష్ణచౌదరి, రాఘవనాయుడు, నారాయణ, గౌనివారిపల్లి రంగప్ప, నరేంద్రరాయల్, ఉమర్‌ఖాన్, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, ప్రభాకర్, నటరాజప్ప, పాలసముద్రం మనోహర్, మూర్తి, వాల్మీకి సోము, సోమశేఖర్, భరత్‌కుమార్, విక్రమ్‌గౌడ్, హరిప్రసాద్, మనిశేఖర్‌రెడ్డి, త్యాగరాజు, చంద్ర, గంగాద్రి, శంకర, తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం →

## ఘనంగా హనుమద్‌వ్రతం

హిందూపురం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త


ప్రత్యేక అలంకరణలో స్వామివారు

పట్టణంలోని శాంతి థియేటర్ సమీపంలో వెలసిన శ్రీపంచముఖ ఆంజనేయస్వామి, శ్రీమంజునాథస్వామి ఆలయంలో సోమవారం హనుమద్‌వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంజనేయస్వామికి అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించి వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం స్వామివారిని పల్లకిలో వుంచి ప్రాకారోత్సవాన్ని నిర్వహించారు. హాజరైన భక్తులకు ఆలయ నిర్వాహకులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

పల్లకి మోస్తున్న భక్తులు

## అన్నదానానికి విరాళం

విరాళం అందిస్తున్న మల్లికార్జున

హిందూపురం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : అయ్యప్పస్వామి ఆలయంలో జరిగే నిత్యాన్నదాన కార్యక్రమానికి మార్కెట్ యార్డు మాజీచైర్మన్ కొండూరు మల్లికార్జున సోమవారం 10 వేల రూపాయలను విరాళంగా అన్నదాన కమిటీ సభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్పభక్తులకు ప్రతి ఏటా నిర్వహించే అన్నదాన కార్య క్రమంలో తాను భాగస్వాముని కావడం సంతోషంగా వుందని ఆయన తెలియచేశారు.

## గ్లోబల్ ఇనిస్టిట్యూట్‌లో ఒజెటి

శిక్షణ ఇస్తున్న దృశ్యం

చిలమత్తూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త : డివిఅండ్‌ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఒకేషనల్ కోర్సులో చదువుతున్న మొదటి, రెండవ సంవత్సరం విద్యార్థులకు ఆన్‌జాబ్ ట్రైనింగ్ (ఒజెటి) శిక్షణను స్థానిక గ్లోబల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్‌లో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా 100 మంది విద్యార్థులకు ప్రాక్టికల్స్ చేయించారు. వృత్తి విద్యా కోర్సులు చదువుతున్న విద్యార్థులకు ప్రాక్టికల్స్ శిక్షణ ఇచ్చి నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నాగేంద్ర, రంగారెడ్డి, విజయ్, హరిబాబు, కమలాక్షమ్మ, రమణ, గ్లోబల్ ఎడ్యుకేషన్ ఇనిస్టిట్యూట్ చైర్మన్ నాగేంద్ర, రఫిక్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌చార్జ్ ఎంపిపి, జడ్‌పిటిసిలకు సన్మానం

ఇన్‌చార్జ్ ఎంపిపి కరణం పుష్పవతిని సన్మానిస్తున్న దృశ్యం

విడపనకల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని ఎంపిపి చాంబర్‌లో ఇన్‌చార్జ్ ఎంపిపి కరణం పుష్పవతి, జెడ్‌పిటిసి హనుమంతులను పాల్తూరు గ్రామ సర్పంచు బ్యులారాణి రాజశేఖర్, గాజుల మల్లాపురం కన్వీనర్ శంకర్‌గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ ఎంపిపి విలేకరులతో మాట్లాడారు. మండలంలోని సర్పంచులు, ఎంపిటిసిలు, మండల, గ్రామస్థాయి ప్రజా ప్రతినిధులతోపాటు అధికారులను సమన్వయం చేసుకుని మండలంలోని సమస్యలు పరిష్కరించడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర నాయకులు భరత్‌రెడ్డి, కరణం భీంరెడ్డి, సహకారసంఘంచైర్మన్ శ్రీరాములు, పేరెంట్స్ కమిటీ చైర్మన్ గిరిబాబు, వైసిపి నాయకులు వన్నారెడ్డి, వీరన్న, ఎర్రిస్వామిరెడ్డి, ఓబులప్ప, రామాంజినేయులు, వెంకటేశులు, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## కుందుర్పి జడ్పిటిసి రాధాస్వామిని పరామర్శించిన మంత్రి

కుందుర్పి జడ్పిటిసి రాధాస్వామిని పరామర్శిస్తున్న మంత్రి తదితరులు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త : ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ అనంతపురం జిల్లా కేంద్రంలోని సవీరా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు కుందుర్పి మండల జడ్పిటిసి రాధాస్వామిని మంత్రి ఉషాశ్రీ చరణ్ పరమార్శించారు. ఈ సందర్భంగా త్వరగా కోలుకుని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని కోరారు. అదే విధంగా వైద్యులతో మాట్లాడి మెరుగైనచికిత్స అందించాలని సూచించారు.

## ఎన్నికల్లో ఒక్క చాన్స్ అంటూ.. రాష్ట్రాన్ని నాశనం చేశారు

కళ్యాణదుర్గం టౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు

2014 ఎన్నికల్లో ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చి జగన్ రాష్ట్రాన్ని ఏ విధంగా పాలిస్తున్నాడో అందరూ గమనిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి పేర్కొన్నారు. గరుడాపురం గ్రామంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఛాన్స్.. అంటూనే రాష్ట్రాన్ని నాశనం చేశారని ప్రేర్కొన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను రాసుకుని టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే పరిష్కరిస్తామని, రాష్ట్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. వైసీపీ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రస్తావించడం ద్వారా వారిని చైతన్య పరచడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున, రాష్ట్ర కార్యదర్శికరణం రామ్మోహన్‌చౌదరి, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామమాత్రపు కార్పోరేషన్లతో ప్రయోజనం శూన్యం

తహశీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న తెదేపా నాయకులు దృశ్యం

కొత్తచెరువు, డిసెంబర్ 05, ప్రభాతవార్త : వైకాపా ప్రభుత్వంలో నామమాత్రంగా ఏర్పాటు చేసిన బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ కార్పోరేషన్లతో ప్రయోజనం శూన్యమని తెదేపా నాయకులు పేర్కొన్నారు. సోమవారం నాలుగురోడ్ల కూడలిలోని ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ కులాలకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా మండల తెదేపా నాయకులు ధర్నా నిర్వహించారు. అనంరతం అక్కడి నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్ళి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత తెలుగుదేశం ప్రభుత్వం బిసి,వ ఎస్‌సి, ఎస్‌టి, మైనారిటీ కార్పోరేషన్లకు సబ్ ప్లాన్ నుండి నిధులు కేటాయించి ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేయడం జరిగిందన్నారు. అయితే వైకాపా అధికారం చేపట్టినప్పటి నుండి పేరుకే కార్పోరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కరూపాయికూడా నిధులు కేటాయించిన పాపాన పోలేదన్నారు. తద్వారా కార్పోరేషన్లన్నీ నిర్వీర్యమయ్యాయని, ఇలాంటి కార్పోరేషన్లతో ప్రయోజనం ఏమిటని వారు ప్రశ్నించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో రద్దు చేసిన 10శాతం రిజర్వేషన్ల పునరద్ధరణకు శాసనసభలో తీర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అందుకు ఎంపిలు పార్లమెంట్ నందు కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి సామకోటి ఆదినారాయణ, మాణిక్యం బాబా, కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు, బండ్లపల్లి రాజు, కొడవగానిపల్లి శివ, డిపో భాస్కర్, బైరాపురం సర్పంచ్ రవికుమార్, బండ్లపల్లి మాజీ సర్పంచ్ కేశప్ప, లోచర్ల మాజీ సర్పంచ్ కిష్టప్ప, నారేపల్లి రామచంద్ర, వాల్మీకి చంద్ర, తులసి, నాగమణి, రాధమ్మ, సైకిల్ షాపు బాబా, చికెన్ సెంటర్ నాగేంద్ర, డ్రైవర్ కేశప్ప, ఆటో లింగమయ్య, కుంచపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు తీవ్ర అన్యాయం చేస్తున్న జగన్ ప్రభుత్వం

### - ధర్మవరం తెలుగు దేశం పార్టీ నాయకులు

డిప్యూటీ తహశీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న మండల బిసి నాయకులు

ధర్మవరం క్రైం, డిసెంబర్ 5 ప్రభాతవార్త : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బిసిలను జగన్ ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేస్తోందని ధర్మవరం తెలుగు దేశం పార్టీ నాయకులు దుయ్యబట్టారు. ఒకవైపు బిసి గర్జన పేరుతో సభను నిర్వహిస్తూనే మరోవైపు మోసం చేస్తున్నారన్నారు. గతంలో చంద్రబాబునాయుడు బిసిలకు అన్ని విధాలుగా లబ్ది చేకూర్చారని తెలిపారు. ధర్మవరం తెలుగు దేశంపార్టీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు మండలంలోని బిసినాయకులు స్థానిక తహశీల్దారు కార్లాయయంలో డిప్యూటీ తహశీల్దాకు వినతిపత్రం అందజేశారు. బిసిలకు పదవులు ఇచ్చామనే చెప్పుకుంటూనే కనీసం వారికి కూర్చోవడానికి కుర్చీ తప్ప ఏమి లేకుండా చేసిన ఘనుడు జగన్ అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పోతకుంట లక్ష్మన్న, గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు గరుడం పల్లి ఎజ్జె చంద్రాయుడు, బిసి సెల్ మండల అధ్యక్షులుజంగం నరసింహుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం

మాట్లాడుతున్న ఇన్‌చార్జ్ ఎంపిపి కరణం పుష్పవతి

విడపనకల్లు, డిసెంబర్ 5 ప్రభాతవార్త : అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో మయూరి విభిన్న ప్రతిభావంతుల సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. మొదట వైసిపి విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ క

03ATP05_03ATP05.qxd 05-12-2022 PM 11:22 Page 1



# జోరుగా ఇదేం ఖర్మ రాష్ట్రానికి

అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

అనంతపురం మాజీ శాసనసభ్యులు తెలుగు దేశం పార్టీ ఇన్‌చార్జ్ వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఆధ్వర్యంలో అనంతపురం నియోజకవర్గం రుద్రంపేట పంచాయితీలని వికలాంగుల కాలనీ విశ్వశాంతినగర్‌లలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు శ్రీ వైకుంఠం ప్రభాకర్‌చౌదరికి ఘనస్వాగతం పలికి వారు మాట్లాడుతూ.. గతంలో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్య మంత్రిగా ఉన్న సందర్భంలో అప్పటి శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆకాలానికి వందలాది పట్టాలు ఇచ్చారని అక్కడి ప్రజలు తిరగటానికి కూడా ఇబ్బందిగా ఉన్న సందర్భంలో మట్టిరోడ్లు వేయించారని నీళ్ల ట్యాం కును కట్టించి సందు సందుకు కుళాయిలు వేయిచి తాగునీటి కొరత తీర్చాడని ఇలా చెప్పుకుటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత ఆయ నకే దక్కుతుందని ఈ మధ్యకాలంలో వరదల కారణంగా కాలనీ ప్రజలంతా నీటిలో దిక్కు దివానం లేక బిక్కుబిక్కుమని ఉన్న సందర్భంలో కూడా అపద్బాంధవుడులా వచ్చి మమ్ములను పరామర్శించి బోజనము సదుపాయం తోపాటు అవసరం అయిన అన్ని సదుపాయాలు కల్పించి మమ్ములను ఆదుకోవటం జరిగిందని చెప్పారు. అదే సందర్భంలో ప్రస్తుత శాసనసభ్యులు ఇప్పటి వరకు మాప్రాంతంలో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన దాఖలాలు లేవన్నారు. వైకుంఠం ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ.. మన ప్రభుత్వం అధికారంఓలకి వచ్చిన తరువాత ఈప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తా మని అక్కడ ప్రజలకు బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ గంపన్న, తెలుగుదేశం పార్టీ రాష్ట్రకార్యదర్శి దేవళ్లము రళి, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు సాలార్‌బాషా, టీడీపీ నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, తెలుగు దేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు డిష్ నాగరా జు, టిడిపి టిఎన్ఇ యుసిజిల్లా అధ్యక్షులు మేకల వెంకటేష్‌గౌడ్, టిడిపి నాయకులు గుర్రం నాగ భూషణ, సర్దార్ టిఎన్‌టి యుసి నియోజకవర్గ అధ్యక్షులు పూల బాషా జెఎం బాషా వడ్డే మురళీ శివబాల పరందామ, వరుణ్ చౌదరి, కుమార్, రఘు బోయపాటి బాలప్ప జీలాన్ తదితర టీడిపీనేతలు పాల్గొన్నారు.

ఇదేం ఖర్మరాష్ట్రానికి కార్యక్రమంలో టీడీపీ నేతలు

# ప్రపంచ మృత్తికా దినోత్సవం

అనంతపురం కల్చరల్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ వ్యవసాయ కళాశాల, ఆచార్య ఎన్‌జి రంగా వ్యయసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో సోమవారం ప్రపంచ మృత్తికా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్ డాక్టర్ రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ.. నేల పోషక నష్టం అనేది పోషకాహారాన్ని బెదిరించేప్రధాన నేల క్షీణత ప్రక్రియ, ప్రపంచ వ్యాప్తంగా ఆహార భద్రత, స్థిరత్వం కోసం ప్రపంచ స్థాయిలో అత్యంత ముఖ్యమైన సమస్యలలో ఒకటిగా గుర్తించబడింది. ప్రపంచ మృత్తిక దినోత్సవం 2022, దాని ప్రచార నేలలు:ఆహారం ఎక్కడ ప్రారంభమవుతుంది. అనే నేల నిర్వహణలో పెరుగుతున్న సవాళ్లను పరిష్కరించడం, నేలపై అవగాహన పెంచడం, సమాజాలను ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన పర్యవరణ వ్యవస్థలు, మానవ శ్రేయస్సును నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతపై అవగాహన పెంచడం లక్ష్యంగా పెట్టుకుంది. నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అని తెలియజేశారు. ప్రపంచ మృత్తికా దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా మృత్తిక శాస్త్ర సహాయ ఆచార్యులు డా.రఘు, కళాశాల అసోషియేట్ డీన్ రవీంద్రనాథ్‌రెడ్డి, విద్యార్థిని, విద్యార్థులకు వ్యాసరచన, పోస్టర్ ప్రదర్శన పోటీలు నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజే శారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల అసోషియేట్ డీన్, డా.రవీంద్రనాథ్‌రెడ్డి, డా.రఘు, జాతీ య సేవా పథకం అధికారి డా.హరీష్, సహాయ ఆచార్యులు డా.గోవర్ధన్, డా.కొండారెడ్డి, డా.కవిత, కళాశాల బోధన సిబ్బందితోపాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీన్‌డాక్టర్ రవీంద్రారెడ్డి

## ఎస్కేయూలో లా అడ్మిషన్లు నిలుపుదల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి - ఎస్ఎఫ్ఐ నేతలు

ఎస్కేయూ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సూర్యచంద్ర యాదవ్ మాట్లాడుతూ.. ఎంతో ప్రతి ష్ట కలిగి మేధావులకు నిలయంగా ఉన్న యూనివర్సిటీ లా డిపార్ట్‌మెంట్‌లో 2022 -23 విద్య సంవత్సరం బుకు అడ్మిషన్స్ చేయకూడదని ఈ నెల 1వ తేది ఎస్కేయూ విసి ఆదేశాల మేరకు రిజిస్ట్రర్, రాష్ట్ర ఉన్నత విద్యా మండలికి లేక రాయడం జరిగింది. లా డిపార్ట్‌మెంట్‌లో అడ్మిషన్లు నిలుపుదల చేయాలని వెల్ ఆష్షన్స్‌లోయూనివర్సిటీ పేరు తీసివేయాలని ప్రతిపాదన పంపడం జరిగింది. కారణమే మంటే లా డిపార్ట్‌మెంట్‌లో ఫ్యాక ల్టీ లేదు అనే ఒక ఉద్దేశ్యంతో దీన్ని సాకుగా పెట్టుకుని ఈ నిర్ణయాన్ని తీసుకుంటున్నారన్నారు. అదే విధంగా ఎస్కేయూ విసి నిర్ణయంను ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం తీవ్రంగా ఖండించింది. విసి ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని యూని వర్సిటీలో లా అడ్మిషన్ అలాగే కొనసాగే విధంగా చేయాలి లేని పక్షంలో ఎస్ ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమాలకు శ్రీకారం చుట్టుతామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రధాన కార్యదర్శి వీరు యాదవ్, యూనివర్సిటీ నాయకులు గిరి, వినోద్, రిషిరెడ్డి, అశోక్, సందీప్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

## బీసీల అభివృతికి నిధులు కేటాయించాలిః తెదేపా

ఆత్మకూరు, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో 50 శాతంపైగా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదిన 56 కార్పొరేషన్లకు నిధులు కేటాయించాలని తెదేపా నాయకులు తెలిపారు. సోమవారం ఆత్మకూరు మండల డిప్యూటి తహశీల్దార్‌కు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ శ్రీనివాసులు,బీసీ సెల్ ఉపాధ్యక్షులు రాజరమేష్ మాట్లాడుతూ చేనేత కళాకా రులకు రాయితీపై పలు పథకాలనుపునరుద్ధరించాలని కోరారు.చేతి వృత్తులు ,కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధికి,పురోబివృద్ధి వైఎస్ ఆర్ పాలన అటంకంగా మారిందన్నారు.జనాభా దామాషా ప్రకారం 56 బీసీ కార్పోరేషన్లకు నిధులు కేటాయించి ఖర్చుచేయాలని,షరతులు లేకుండా విదేశీ విద్య పథకాన్ని కొనసాగించాలని పేర్కొన్నారు.మత్స్య కారులకు సబ్సిడీపై వలలు,పడవలు పంపిణీ పునరుద్ధరించాలి..జీవో నెం 217ను రద్దు చేయాలని,బీసీలకు చిన్న,మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పునరుద్ధరిం చాలని,బీసీ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం కల్పించాలని కోరారు.బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకోవాని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ అధ్యక్షరాలు పెద్దలక్ష్మమ్మ, కందుల ఓబుళపతి, రాందాసు, అక్కులప్ప,గ్రామ కమిటీ అధ్యక్షడు బొమ్మయ్య,నాయీ బ్రహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్, మండల తెదేపా నాయకులు ఆంజినేయులు,ముట్టాల తిమ్మ రాయుడు, గోపి,మురళి,గ్యాస్‌శీనా,బాలప్ప,లక్ష్మినారాయణ,సింగంపల్లి తాండా శ్రీనివాసులు,బీసీ సెల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వినతి పత్రం అందిస్తున్న తెదేపా నాయకులు

## ఎస్పీ దృష్టికి 85 పిటీషన్లు

అనంతపురం క్రైం,

డిసెంబర్ 5 ప్రభాతవార్త

జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి సోమవా రం స్పందన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో 85 పిటీషన్లు స్వీకరించారు. ప్రతి పిటిష నర్‌తో జిల్లా ఎస్పీ ముఖా ముఖిగా మాట్లాడి వారి పిటిషన్లకు చట్టపరిధిలో పరిష్కారం చూపేలా సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేదింపులు, రస్తా వివాదాలు, భూ వివాదాలు తదితర సమ స్యలపై పిటిషన్లు వచ్చాయి. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన పిటీషనర్లకు దేవా చారిటబుల్ ట్రస్టు సహకారంతో భోజన సౌకర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

పిటీషనర్ల సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

## నాయీ బ్రహ్మణ కార్పోరేషన్ నిర్వీర్యం..

ఆత్మకూరు డిసెంబర్ 5 ప్రభాతవార్త

వైకాపా మూడున్నరేళ్ల పాలనలో బీసీల సంక్షేమాన్ని విస్మరించిందని నాయీ బ్రహ్మణ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ సోమవారం ప్రకటనలో పేర్కొన్నారు.బీసీలకు సంక్షేమ పథకాలు అమలు చేయకేండా ఉన్నవాటికి తిలోదకాలు ఇచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో మండల నాయీబ్రహ్మణ నాయ కులు పాల్గొన్నారు.

## ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం తగదు

( మొదటి పేజీ తరువాయి )

హెచ్చరించారు. నిర్లక్ష్యం వహించే తహశీల్దార్‌లపై సిసిఎల్ రూల్స్ క్రింద క్రమశిక్షణ చర్యలు ఉంటాయన్నారు. పెనుకొండ, చిలమత్తూరు, మడకశిర, ధర్మవరం, ముదిగుబ్బ, లేపాక్షి, పుట్టపర్తి మండలాల తహశీల్దార్లు వివిధ కేసులకు కౌంటర్ ఫైల్ దాఖలు చేయాలన్నారు. అమడగూరు, అమరాపురం సచివాలయాల్లో పని చేస్తున్న హెల్పర్ అసిస్టెంట్, మహిళా పోలీస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వసతి గృహాలను గురువారం లోపు తనిఖీ చేయాలని ఆదేశించారు. డాట్ ల్యాండ్‌పై చెన్నేకొత్తపల్లి తహశీల్దార్‌ను నివేదికలను త్వరితగతిన సిద్ధం చేసి, కలెక్టర్ కార్యాలయానికి సమర్పించాలని ఆదేశించారు. లోకాయుక్త కేసులనునిర్లక్ష్యం చేయరాదని తహశీల్దార్ మరియు ఆర్‌డిఓలను ఆదేశించారు.

**గృహ నిర్మాణ పనులు వేగవంతం చేయండి**

పేదల సొంతింటి కల నెరవేర్చినప్పుడు వారి కళ్ళలో ఆనందం మనం చూపించిన ప్రేమ ఎంతో సంతృప్తి నిస్తాయని, ఇటువంటి బృహత్తర కార్యక్రమాలలో అలసత్వం వహించకుండా గృహ నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అనేక మున్సి పాలిటీల్లో బిలో బేస్మేంట్ లెవల్‌లో ఉన్న వాటిని ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, బేస్మేంట్ స్థాయిలో ఉన్న వాటిని రూఫ్ లెవల్‌కు, రూఫ్‌లెవలలో ఉన్న వాటిని ఫినిషింగ్ స్థాయికి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా నిర్దేశించిన లక్ష్యాలను సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. లబ్ధిదారుల మోటివేషన్ లేనప్పటికీ జియోట్యాగింగ్, రిజిస్ట్రేషన్‌లలో ఆలస్యం ఎందుకు జరుగుతోందని కలెక్టర్ ప్రశ్నించారు. లే ఔట్లనందు ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా హౌసింగ్ పిడి, ఇఇ, డిఇలు ప్రతి రోజూ సమీక్షించాలన్నారు. బుక్కపట్నం, అమడగూరు, బత్తలపల్లి, ధర్మవరం అర్బన్, హిందూపురం అర్బన్, కదిరి అర్బన్, చిలమత్తూరు, సోమందేపల్లి, గోరంట్ల గృహ నిర్మాణంలో పనులను ఇంజనీరింగ్ అసిస్టేంట్లు వెనుకబడి ఉన్నారని, మరింత పురోగతి సాధించాలని అధికారులను ఆదేశించారు. డిసెంబర్ 21వ తేదిన సామూహిక గృహ నిర్మాణం కార్యక్రమాలు నిర్వహించడం జరుగతుందన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో బిసిలపై దాడి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు - బికె పార్థసారథి

అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

పుంగనూరులో పారాశ్రామిక వేత్తరామచంద్ర యాదవ్ ఇంటిపై వైసీపీ నాయకులు, కార్యకర్తలు జరిపిన దాడి అమానుషమని శ్రీ సత్యసాయి జిల్లా పార్టీ అధ్యక్షులు బికె.పార్థసారథి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పోలీసుల అండదండతో వైసీపీ గూండాలు రామచంద్ర యా దవ్ ఇంటిపై దాడి చేశారని, బిసిల రాజకీయ ఎదుగుదలను చూసిఓర్వ లేక ఈ చర్యలు పాల్పడ్డారని తెలిపారు. పుంగనూరులో వైసీపీ మోనార్క్ పాలన సాగుతోందని, ఇంది ప్రజాస్వామ్యంలో చీకటి రోజులుగా పేర్కొనవచ్చు. రాష్ట్రంలో భారత రాజ్యాంగం బదులు రాజారెడ్డిరాజ్యాంగం, పుంగనూరులో పెద్దిరెడ్డి రాజ్యాంగం అమలు అవుతోందన్నారు. పుంగనూ రులో వందల సం ఖ్యలో వైసీపీ గూండాలు రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర వహించడం దేనికి సంకేతం..? రక్షణగానిలవాల్సిన పోలీసులు మంత్రి పెద్దిరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం రాజా ం యగంలో చీకటి రోజని తెలిపారు. బాధితులు పోలీసులకు ఫోన్‌లో ఫిర్యాదు చేసినా స్పందించకపోవడం బాధాకరమన్నారు. రామచంద్రయాదవ్ జరిగిన దాడిని చూస్తుంటే వైసీపీ సర్కార్‌కు బిసిలపై ఉన్న శ్రద్ధ ఏంటో అర్థమవుతోందని, ప్రజాస్వామ్యవాదులంతా స్పందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

బికె.పార్థసారథి

## బిసి నేత రామచంద్ర యాదవ్ ఇంటిపై దాడి పిరికి పంద చర్య - జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఇంకే ఈశ్వరయ్య

అనంతపురం అర్బన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

చిత్తూరు జిల్లా మంత్రి పెద్దిరెడ్డి నియోజకవర్గం పుంగనూరులో జనసేన బిసి నేత రామచంద్ర యాదవ్ ఇంటిపైన దాడులు చేయడం రాజకీయాలకు తగదు. ఏ పార్టీ అయినా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇలాంటి దాడులను ప్రోత్సహించరాదని జనసేన జిల్లా ఉపాధ్య క్షులు అంకె ఈశ్వరయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికోసం బిసి గర్జనలు ఎందు కో సంబిసి గర్జనలు అని ప్రశ్నించారు. బిసి నాయకుడు ఆర్. కృష్ణయ్య, జనసేన పార్టీ తరుపున పుంగనూరు ఎమ్మెల్సీగా పోటీ చేసిన బిసి నాయకుడు రామచంద్రయాదవ్ ఇంటిపై మంత్రి పెద్దిరెడ్డి అనుచరులు వైసీపీ మద్దతు దారులు దాడి చేస్తే ఎందుకు స్పందించలేదని ప్రేశ్నించారు. కేవలం రైతులకు మద్దతుగా ధర్నా చేసినందుకు ఇంటిని, అక్కడున్న వాహనా లను ధ్వంసం చేయడం, కనిపించిన వ్యక్తులను తీవ్రంగా గాయపర్చడం ఇదంతా వైసీపీ గుండా గిరి పాలనకు అద్దంపడుతోందన్నారు. వైసీపీ ప్రభు త్వం బిసిల జోలికి వస్తే రాబోవు ఎన్నికల్లో ప్రజలు ఇంటికి పంపించడం తథ్యమని, జిల్లా ఉపాధ్యక్షులు అంకె ఈశ్వరయ్య హెచ్చరించారు.

ఇంకే ఈశ్వరయ్య

## విజయభాస్కర్‌రెడ్డి మంచి సంఘ సేవకుడు - ఆలం నరసానాయుడు

నార్పల రూరల్,

డిసెంబర్ 5 ప్రభాతవార్త

విజయభాస్కర్‌రెడ్డి మంచి సంఘ సేవకుడని తెలుగుదేశం పార్టీ శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సబ్యులు ఆలం నరసానాయుడు పేర్కొన్నారు. మండలంలోని దుగుమర్రి గ్రామంలో సామాజిక కార్యకర్త కొమ్మిరెడ్డి విజయ భాస్క ర్‌రెడ్డి సంతాపసభను సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆలం నరసానాయుడుతో పాటు జిల్లా నాయకులు ఆలం వెంకటనంసానాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా విజయభాస్కర్‌రెడ్డి చిత్రపటా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆలం నరసానాయుడు మాట్లాడుతూ చిన్న వయసులోనే మంచి పేరు సంపాదిం చుకున్న వ్యక్తి విజయభాస్కర్‌రెడ్డి అన్నా రు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఆయన నిస్వార్థంతో ప్రజలకు సేవలు అందించారని కొనియాడారు. ఆయన మృతి టిడిపి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరనిలోటన్నారు. ఆయన స్థానం భర్తీ చేయలేనిదన్నారు. ఆయన కుటుంబసభ్యులకు ఆలం కుటుంబం ఎల్లప్పుడూ అండగా వుంటుందని తెలిపారు. హాజరైన వారికి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విజయభాస్కర్‌రెడ్డి అభిమానులు పాల్గొన్నారు.

నివాళులు అర్పిస్తున్న ఆలం నరసానాయుడు, తదితరులు

# కేజీబీవీలను గాలికి వదిలేసిన జీసీడీవోని సస్పెండ్ చేయాలి

## - స్పందనలో జిల్లా కలెక్టర్‌కు విద్యార్థి సంఘాలు ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, డిసెంబర్ 5 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కేజీబీవీల పర్యవేక్షణను గాలికి వదిలేసిన జీసీడీవో రెబెకాని వెంటనే సస్పెండ్ చేయాలని పలు విద్యార్థి సంఘాలు సోమవారం స్పందనలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపిఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల రాఘవేంద్ర, ఎస్ఎఎఐ జిల్లా అధక్షులు పరమేష్, ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్, జిల్లా కార్యదర్శి ఎస్.అబ్దుల్ ఆలం, జిల్లా కార్యదర్శి వీరేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ...ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా సోమందేపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్ రెబెకా అడ్డదారిలో జీసీడీవోగా వచ్చిందన్నారు. ఆమె తన పరిధిలోని 62 కేజీబీవీలను నిత్యం పర్యవేక్షణ చేయాలని, నెలకు 13 రోజులు కేజీబీవీలను తనిఖీలు చేయాలని, నెలలో మూడు రోజులు కేజీబీవీలోనే రాత్రిపూట నిద్ర చేయాలని జాబ్ చార్ట్‌లో ఉందన్నారు. కానీ ఆ జీసీడీవో ఏ ఒక్క రోజు కూడా కేజీబీవీలో రాత్రి పూట బస చేయలేదన్నారు. కేజీబీవీలను తూతూమంత్రంగా పర్యవేక్షణ, తనిఖీలు చేయడం వలన పలు ఘటనలు చోటు చేసుకున్నాయన్నారు. గత రెండేళ్ల క్రితం నల్లమాడ కేజీబీవీల్లో ఇన్‌చార్జ్ ఎస్‌వో పలు అక్రమాలకు పాల్పడంతో ఆమెను ఇన్‌ఛార్జ్ బాధ్యతలు నుంచి తొలగించారన్నారు. పెద్దపప్పూరు కేజీబీవీలో భోజనం నాణ్యత లేదని ఫిర్యా దులు వచ్చాయన్నారు. గుంతకల్లు కేజీబీవీలో అక్రమాలు జరుగుతు న్నాయ ని స్థానిక కోర్టు సుమోటో కింద కేసు నమోదు చేసిందన్నారు. ఈ ఎడాది అక్టోబర్‌లో రామగిరి కేజీబీవీ ఉద్యోగులు డ్యూటీ ఎగొట్టి పేరూరు డ్యాంకి టూరు వెళ్ళారన్నారు. కదిరి కేజీబీవీలో పది తరగతి చదివే ఓ విద్యార్థినికి బాల్య వివాహం జరిగిందన్నారు. గతంలో గుమ్మగట్ట కేజీబీవీ ఇన్‌చార్జ్ ఎస్‌వోగా పనిచేస్తున్న సమయంలో ఓ విద్యార్థినీ తిరుపతికి వెళ్ళి బాల్య వివాహం చేసుకొని వచ్చిన తర్వాత ఆ అమ్మాయితో తాళిబొట్లు, సెల్‌ఫోన్ లభించాయన్నారు. ఆ ఇన్‌చార్జ్ ఎస్‌వోనే ఆ కేజీబీవీలోనే సంసారం పెట్టింది. ఈ ఎడాది జూలై 22న యల్లనూరు కేజీబీవీలో సాయంత్రం భోజనం తిని విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారన్నారు. ఈనెల 2న శింగనమల కేజీబీవీలో శుక్రవారం రాత్రి ఫుడ్ పాయిజన్ వలన విద్యార్థులు అస్వస్థతకు గురైయ్యారన్నారు. జీసీడీవో పర్యవేక్షణను గాలికి వదిలేయ డంతోనే ఈ ఘటనలు జరిగాయన్నారు. కావున విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న జీసీడీవోని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని విద్యార్థి, ప్రజా సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందించి డీఈఓతో విచారణ చేయించి జీసీడీవోపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపిఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు హర్ష, అర్జున్, శేఖర్, శివ, పిడిఎస్‌యు నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు.

స్పందనలో జిల్లా కలెక్టర్‌కి ఫిర్యాదు చేస్తున్న ఏపిఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు

## మన్నీల పంచాయితీ గ్రామ కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలి

### మన్నీల గ్రామ ప్రజలు,సిపిఎం నాయకులు

అనంతపురం రూరల్,డిసెంబర్ 05 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం మన్నీల గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న లక్ష్మినారాయణ పర్మినెంట్ పంచాయితీని గాలికివదిలేచి,ఇన్‌చార్జ్ పంచాయితీలో ఎక్కువ టైం పని చేస్తున్న కార్యదర్శి మాకు వద్దు అని ఆయనను వెంటనే బదిలీ చేయాలని గ్రామ ప్రజలు, సిపిఎంనాయకులు రామాంజి నేయులు,పుష్పరాజు స్పందన కార్యక్రమంలో కలెక్టర్ నాగలక్ష్మికి అర్జీ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన్నీల గ్రామ పంచాయితీ పర్మినెట్ కార్యదర్శిగా లక్ష్మినారాయణ జూలై నెలలో బాధ్యతలు స్వీకరించడంతో పాటు కక్కలపల్లి కాలనీ పంచాయితీకి ఇన్‌చార్జ్ కార్యదర్శి విధులు నిర్వహించడం జరుగుతుందని కాని పర్మినెంట్ కార్యదర్శిగా ఉన్న మన్నీల గ్రామానికి వారానికి ఒక్క రోజు మాత్రమే వస్తు ఇన్‌చార్జ్‌గా ఉన్న పంచాయితీకి మాత్రం వారంలో ఐదు రోజులు పనిచేస్తు మన్నీల గ్రామంలోని సమస్యలను గాలికి వదిలేచి గ్రామానికి వచ్చిన రోజు ఏవరైన ప్రజలు సమస్యలు పరిష్కరించడంలేదని ప్రశ్నిస్తే వారిపైన ఎదురుదాడి చేస్తు అసభ్య పదాజాలంతో భయభ్రాంతులకు గురిచేయడం జరుగుతుందన్నారు. వారంలో వచ్చిన ఒక్క రోజు మద్యాహ్నం 2 గంటలకే సచివాలయం ఖాళీ చేసి వెళ్లిపోవడం జరుగుతుందన్నారు. ఆయన విధులు స్వీకరించినప్పటి నుంచి నేటీ వరకు గ్రామ ప్రజలతోగాని,సచివాలయ సిబ్బంది తోగాని గ్రామ సమస్యల గురించి చర్చించి వాటీ పరిష్కరానికి పాటుపడిన పాపనపోలేదన్నారు.ఇయన సచివాలయంలో కుర్చోకుండా బయట కాలక్షేపం చేస్తు బయట వ్యక్తులకు వినబడే విధంగా సచివాలయ,పంచాయితీ కార్మికులు,ప్రజలను తీవ్రమైన పదజాలంతో దూషించడం జరుగుతుందన్నారు. అదే విధంగా గ్రామంలో సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగు తుందని ఎవరైన ప్రజలు అడిగితే వారిపై నేను గతంలో ఆర్మీలో పనిచే సిన్నాను నేను ఎవరికి భయపడను ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి నాకు ఎలాంటీ భయం లేదు ఎదుకంటే నాకు ఎమ్మెల్యే సపో టుుందంటు బార్డర్‌లో శత్రువులను చూసినట్లు ప్రజల ను, అధికారులను చూడడం జరుగుతుందన్నారు. గ్రామంలో గ్రామ సభ నిర్వహణకు సర్పంచ్‌కు, ఉప సర్పంచ్‌కు వార్డు సభ్యులకు ఉదయం 10 గంటలకు ఉంటుందని సమాచారం పంపుతారు ఆయన మాత్రం మధ్యాహ్నం 12 గంటలకు సమావేశానికి హజ య్యా గ్రామ సభను తూతూ మంత్రంగా ముగించడం జరుగుతుం దన్నారు.ఈయన కార్యదర్శిగా భాధ్యతలు స్వీకరిం చినప్పటి నుంచి నేటీ వరకు కేవలం 25 రోజులు మాత్ర మే సచివాలయానికి రావడం జరిగిందన్నారు.ఈ కార్యదర్శి సచివాల యానికి సరిగా రాకపోవడ ంతో గ్రామంలో అనేక సమస్యలు ఏర్పాడం జరుగుతు ందన్నారు.గ్రామ సమస్యలు పరిష్కరిం చని ప్రజలకు అందుబాట లో ఉండని అధికారి మాకు వద్దు అంటు సర్పంచ్, ఉప సర్పంచ్,వార్డు సభ్యులతో పాటు గ్రామ ప్రజలందరు పంచాయితీ కార్యదర్శిని వెంటనే బదిలీ చేయాలని కలెక్టర్‌ను కోరారు.

కార్యదర్శిని బదిలీ చేయాలని స్పందనలో ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

## బాలింతలకు,గర్భవతులకు నాణ్యమైన కోడిగుడ్లు అందించండి

### రుద్రంపేట గ్రామ సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్, డిసెంబర్ 05 ప్రభాతవార్త:

అంగన్‌వాడి కేంద్రంకు వచ్చే విద్యార్థులకు రుచికరమైన భోజ నంతో పాటు బాలింతల కు,గర్భ వతులకు నాణ్యమైన కోడి గుడ్లు అందించాలని రుద్రంపేట

# మీ ఇంట్లో మేలు జరిగితే జగనన్నకు తోడుగా ఉండండి
## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

శింగనమల, డిసెంబర్ 5 ప్రభాతవార్త

పిల్లలచదువు కోసం ప్రభుత్వం ఏ ఖర్చు నైనా సరే దానిని నేనుగా ఖర్చు గా భావించనని, అది నా పిల్లలకు ఇచ్చే ఆస్తిగా భావిస్తానని, జగన న్నచె బుతూ ఉంటారని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పేర్కొన్నారు. ఆమె సోమ వారంమండల పరిధిలోని పెరవలి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడు తూ.. మూ డున్నరేళ్లలోనే విద్య కోసం మన జగనన్న ప్రభుత్వం చేసిన ఖర్చు అక్షరాల 55వేల కోట్లు అని తెలిపారు. అందుకే మీ ఇంట్లో మంచి జరిగిందా లేదా అన్నది ఒక్కటే కొలమా నంగా తీసుకోండి. మీ ఇంట్లో మంచి జరిగితే జగన న్నకు తోడుగా ఉండండని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భ ంగా గ్రామం లో జగనన్న సంక్షేమ పథకాలతో లబ్ది పొందిన లబ్దిదారులు లక్ష్మిదేవి ఇంటికి వెళ్లి ఆమెకు సంక్షేమ పథకాలు వివరించారు. వైఎస్ఆర్ ఆసరా ద్వారా 14,670, వైఎస్ఆర్ సున్నా వడ్డీ ద్వాక్రా ద్వారా 1214, వైఎస్ఆర్ పింఛన్ కానుక ద్వారా 1,012000, వైఎస్ఆర్ రైతు భరోసా ద్వారా 40,500, ఇంటిస్థలం ద్వారా 2 లక్షలు, ఇల్లు 2.50లక్షలు, మొత్తం చేకూరిన లబ్ది 6, 18,384 లనితెలిపారు. ఈ సందర్భ ం గా లబ్దిదారు మాట్లాడు తూ.. జగనన్న మాకు అన్ని విధాలా సహకారం అందిస్తున్నారని అందుకు కృతజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విం డో అధ్యక్షులు బొమ్మనశ్రీరా మిరె డ్డి, ఎంపిపి యోగేశ్వరి, జడ్పిటిసి కంచిరెడ్డి సుధ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలకుమారి, ఏఓ చిన్నమ్మ, వెలుగు ఏపిఎం నారాయణా స్వా మి, ట్రాన్స్కో ఏఇ విజయ్కుమార్, ఆర్డబ్ల్యూ ఏఈ శ్రీనివాసులు, ఐఓఆర్డి శివనారాయణరెడ్డి, పంచాయితీ కార్యదర్శి, విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

# అర్హతే ప్రామాణికంగా 90శాతం హామీలు అమలు - ప్రజాబలంతోనే మరోసారి అధికారంలోకి

బత్తలపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హతే ప్రామాణికంగా 90శాతం పథకాలు అమలు చేసిన ఘణత ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డికి దక్కుతుందని, ప్రజాబలంతోనే మరోసారి అధికారంలోకి వైకాపా ప్రభుత్వం వస్తుందని ఎం ఎల్ఏ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ఎస్సీ కాలని, బోయ వీధిలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్ఏ కాలనీలలోని వీధుల న్ని తిరుగుతూ ప్రతి ఒక్కరిని పలుకరిస్తూ, ప్రజల సమస్యలు వింటూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఆదేశిస్తూ ముందుకు కదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా సంక్షేమఫలాలు అందించామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తమకు తెలుసునని ప్రతిపక్ష పార్టీలు చెప్పనవసరం లేదన్నారు. ప్రతిపక్షపార్టీలకు ప్రజలలో విశ్వాసం లేకనే ఎదో ఒక రాద్ధాంతం చేయాలని చూస్తున్నారన్నారు. ప్రజా బలంతో ముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి గద్దెనెక్కడం ఖాయమ న్నారు. సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు సమయానికి కార్యాలయాలకు వచ్చి విధులు నిర్వర్తిస్తే మంచిదన్నారు. వాలంటీర్లు పనిచే యలేక పోతే మాను కోవాలన్నారు. నిర్లక్ష్యంగా ఎవరు విధులు నిర్వహించినా ఫలితం వుండద న్నారు. వాలంటీర్, సచివాలయ వ్యవస్థపై మాటలు మాట్లాడిన వారే ఇప్పు డు వారిని కొనసాగిస్తామని చెబుతున్నారన్నారు. ఇళ్లురాలేదని చెపుతున్న వారి నుండి ఆయా క్లస్టర్ పరిధిలోని వాలంటీర్లు అర్జీలు తీసుకొని అధికా రులకు ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలాలను అమ్ముకున్నా, కట్టుకోకు న్నా, బాడుగకు ఇచ్చుకున్నా వాటిని రద్దుచేసి అర్హులైన వారికి కేటాయి ంచాలని తహశీల్దార్ యుగేశ్వరి దేవికి సూచించారు. కాలనీల లో డ్రైనేజీ సమస్యను ఏవి ధంగా పరిష్కరించాలో వివరించారు. కాలనీ లో తిరు గుతున్న సమయంలో పలు వు రు తమ సమస్యలను ఎంఎల్ఏ దృష్టికి తీసు కువచ్చారు. తమ ఇంటిపై విద్యుత్ లైన్లు పోతు న్నాయని, వాటిని మార్పిం చాలన్నారు. ఫించన్లు, రేషన్కార్డులు మంజూ రు కాలేదని తెలపడంతో వారికి ఎందుకు మంజూరు కావడంలేదో సచి వాలయ సిబ్బందితో చెప్పించారు. సిమెంటురోడ్లు, మురికి కాలువలు కావాల ని కోరగా వాటికి ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. అంతకుముందు శివాలయం, లక్ష్మినరసింహస్వామి ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురుబకార్పొరేషన్ చైర్మన్ కోటి సూర్యప్రకాష్బాబు, జెడ్పిటిసి కోటిసుధ, మార్కెట్యార్డ్ మాజీ చైర్మన్ గోళ్లపల్లి రామక్రిష్ణారెడ్డి. సర్పంచు అక్కిం కాశమ్మ, ఉప సర్పంచు కోటి గోపినాథ్, ఎంపిటిసి సభ్యులు కోటి నరేష్, ఎంపిడిఓ సాయి మనోహర్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వరలక్ష్మి, ఎస్ఐ శ్రీహర్ష, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, మండలకన్వీనర్ బయపరెడ్డి, కమతం ఈశ్వరయ్య, ఈడిగ కాశప్ప, యోగానందాచారి, కరీంసాబ్లతో పాటు వైకాపా నాయకులు, మండల అధికారులు పాల్గొన్నారు.

మహిళలతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎంఎల్ఏ కేతిరెడ్డి

# ప్రతి మహిళా మొబైల్లో దిశ యాప్ ఉండాలి - జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

అనంతపురం, డిసెంబర్ 5 ప్రభాతవార్త బ్యూరో

జిల్లాలోని ప్రతి మహిళా మొబైల్లో దిశ యాప్ను ఇన్స్టాల్ చేసుకుని మహిళలపై హింసలేని సమాజ నిర్మాణానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోనిరెవెన్యూ భవన్లోచట్టపరంగా మహిళలకు ఉన్న రక్షణలు, మహిళలపై జరుగుతున్న హింసపై అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు. ఈ సందర్భ ంగా కలెక్టర్మాట్లాడుతూ.. మహిళలు తమకుఎదురయ్యేప్రమాణాలు, తమకు న్న హక్కులపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం హింసను అరికటట్టం లో ప్రదాన భూమిక పోషిస్తుందన్నారు. ప్రమాదంలో ఉన్నప్పుడు హెల్ప్ లైన్ నెంబర్లకు డయల్ చేయాలి, దిశ యాప్లో ఎస్ఓఎస్ బటన్ నొక్కాలి అనే చిన్నచిన్న విషయాలు తెలిసి ఉండటం కూడా ఒక మహిళ జీవితంపై ఎంతో సానుకూల ప్రభావం చూపుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ గాయత్రిదేవి, ఐసి డిఎస్ పిడి శ్రీదేవి, గృహ హింసపై న్యాయ సల హాదా రులు నర్మద తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్ఎస్.నాగలక్ష్మి తదితరులు

# కర్నూలులో కదం తొక్కిన సీమ వాసులు

( మొదటి పేజీ తరువాయి ) విజయ్కుమార్రెడ్డి మాట్లాడుతూ.. కర్నూలును ఆంధ్రప్రదేశ్కు న్యాయరాజధానిగా చేయడం నేటి పరిస్థితులకు అత్యంత అవసరం అని రాజధానిని కోల్పోయినప్పటి నుంచి ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందన్నారు. ఒకప్పుడు సంపన్న ప్రాంతంగాపేరుగాంచిన ప్రాంతం ఇప్పుడు వెనుకబడిన ప్రాంతంగా నిలిచిందని, వ్యవసాయం, పారిశ్రామికీకరణ వంటి రంగాల్లో గతప్రభుత్వాలు నిర్లక్ష్యం వల్ల నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు పెరిగాయి. నిరుద్యోగులు ఇతర ప్రాంతాలకుఉద్యోగాలు చేస్తున్నారని, మన హక్కులు సాధించుకోవడానికి ఇక్కడే ఉద్యోగాలు చేయడానికి మనకు సామర్థ్యం లేదా మనం అర్హులు కాదా అని ప్రశ్నించారు. డాక్టర్ సతీష్, పుల్లయ్య, రవీంద్ర, కె.వి.సుబ్బారెడ్డి, కె.శ్రీనివాస్రెడ్డి తదితర జేఏసి నాయకులు మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల తర్వాత తెలంగాణ విడిపోయింది. శ్రీభాగ్ ఒప్పందం పునాదిగా 1953 నాటి ఆంధ్ర రాష్ట్రమే మనముందు ఇప్పుడు నిలిచింది. రాష్ట్రంలోని మూడు ప్రాంతాల వారు శ్రీభాగ్ సాక్షిగా వికేంద్రీకరణ స్ఫూర్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాటసాని రాంభూపాల్రెడ్డి, కాటసాని రామిరెడ్డి, మేయర్ బివై.రామయ్య, బుట్టరెంజుక, బైరెడ్డి సిద్దార్థరెడ్డి, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్రెడ్డి, ప్రభుత్వ విప్ కాపు రామచంద్రారెడ్డి, అనంతపురం జిల్లా పరిషత్ చైర్మన్ బోయ గిరిజమ్మ, అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ, సాదన సమితి ఉమ్మడి అనంతపురం జిల్లా జేఏసీ చైర్మన్ ఆలూరు రామిరెడ్డి తదితరులు ప్రసంగించారు. ఈ సభ ద్వారా రాయలసీమ ప్రజల హక్కులను సాధించుకోవాలని, శ్రీభాగ్ స్ఫూర్తిని కొనసా గించాలనిపిలుపునిచ్చారు. బహిరంగ సభలో రాయలసీమ ప్రాంతాల ప్రజా సంఘాలు, విద్యార్థి, రైతు సంఘాలు, మేధావులు, వివిధ వర్గాల ప్రజలు, పెద్ద ఎత్తున మహిళలు విద్యార్థులు లక్షలాదిగా తరలి వచ్చారు. అనంతపురం జిల్లా నుంచి మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కొగటం విజయభాస్కర్రెడ్డి, వాసంతి సాహిత్య, మైనార్టీ నేత నదీం అహ్మద్, అడిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులుపామిడి వీరాంజినేయులు, వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షులు గాజుల ఉమాపతి, కార్యదర్శి రాజశేఖర్, అభివృద్ధి వికేంద్రీకరణసాధన నాన్ పొలిటికల్ జేఏసి సభ్యులు గాజుల వెంకటసుబ్బయ్య, కెపి కుమార్, కార్పోరేటర్లు సైఫుల్లా బేగ్తో పాటు మరికొందరు నాయకులు, కార్పోరేటర్లు, అనంతపురం తాడిపత్రి గుంతకల్లు పెనుకొండ , హిందూపురం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన న్యాయవా దులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష నోటిఫికేషన్ రద్దు

( మొదటి పేజీ తరువాయి ) ర్యాటిఫికేషన్ రాయడం జరిగింది. అంతే కాకుండా అతన్ని కలెక్టరేట్కి డిప్యూటేషన్ వేయించడం జరిగింది. అంతే కాకుండా నోటిఫికేషన్లోని 9 పోస్టులకు వచ్చిన 80 దరఖాస్తులలో ఎన్ని తిరస్కరించారో,ఏఏ కారణాలతో తిరస్కరించారోనన్న వివరాలను కూడా గోప్యం ఉంచడం జరిగింది. ఈనెల 5న మధ్యాహ్నం 3 గంటలకు జరగాల్సిన ఇంటార్వ్యూలకు ఎంపికైన అభ్యర్థుల వివరాలు, మార్కుల వివరాలను కూడా అధికారికంగా ప్రకటించలేదు. అంతే కాకుండా నిబంధనల ప్రకారంగా లోకల్ దరఖాస్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాల్సి వుంది. కానీ ఆ ఇన్చార్జ్ డీఈవో నాన్ లోకల్ దరఖాస్తులకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి ఒక పోస్టుకి ఇద్దరు చొప్పున ఇంటార్వ్యూలకు రావాలని అభ్యర్థులకు ఫోన్ చేసి చెప్పడం జరిగింది. దీంతో పలు ఉపాధ్యాయ సంఘాలు ఇన్చార్జ్ డీఈవో తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజా ప్రతినిధులకు, అధికారులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. మరి కొన్ని సంఘాలు కూడా ఖాళీ పోస్టులను ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే భర్తీ చేయాలని పత్రిక ప్రకటనలు విడుదల చేశాయి. ఈ విషయంపై ఈనెల 5న వార్త దినపత్రికలో అడ్డగోలుగా సమగ్రశిక్ష పోస్టుల భర్తీకి ప్రయత్నం? అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఈ కథనం విద్యాశాఖ, సమగ్రశిక్ష రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ల దృష్టికి వెళ్ళింది. అంతే కాకుండా పోస్టుల భర్తీ ప్రక్రియలో ఇన్చార్జ్ డీఈవో వ్యవహరిస్తున్న తీరుపై సోమవారం కూడా పలు ఉపాధ్యాయ సంఘాలు స్పందనలో జిల్లా కలెక్టర్కి ఫిర్యాదు చేయడం జరిగింది. అందుకు కలెక్టర్ స్పందించారు. ఇన్చార్జ్ డీఈవో తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి ప్రస్తుత నోటిఫికేషన్ని రద్దు చేస్తున్నామని, త్వరలో రీ నోటిఫికేషన్ని విడుదల చేస్తామని ఉపాధ్యాయ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. నోటిఫికేషన్ని రద్దుచేశామని, రీ నోటిఫికేషన్ని విడుదల చేస్తామని, అప్పుడు మీరంతా మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని శ్రీ సత్యసాయి జిల్లా సమగ్రశిక్ష అధికారులు అభ్యర్థులకు చెప్పి వెనక్కి పంపించారు. దీంతో ఎంఈవోలు, హెచ్ఎంలు, టీచర్లు హర్షం వ్యక్తం చేశారు. త్వరలో ఇచ్చే రీ నోటిఫికేషన్లో మొత్తం 10 ఖాళీ పోస్టులను చూపించి, ప్రభుత్వ నిబంధనల ప్రకారంగానే భర్తీ చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

# పెన్నానదిలో అక్రమంగా ఇసుకను తరలించిన వారిని అరెస్టు చేయాలి

( మొదటి పేజీ తరువాయి ) వ్యతిరేకిస్తూ హైకోర్టు స్టేను అమలు చేయాలని అక్రమార్కులపై కేసులు నమోదు చేస్తూ అరెస్టు చేసి యంత్రాలు, ట్రిప్పర్లను సీజ్ చేయాలని ఈనెల 3న తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేశామని అయితే అధికారయంత్రాంగం అక్రమ ఇసుక రవాణాను నిలిపివేయించారే కానీ ఇసుకాసురులపై కేసులు నమోదు చేసి అక్రమంగా ఇసుకను రవాణా చేసి సొమ్ము చేసుకున్న ప్రజాధనాన్ని రికవరీ చేయించటానికి చర్యలు చేపట్టకపో వటంలో ఆంతర్యమేమిటో అంతుపట్టని విధంగా తయారైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వంకరాజుకాల్వ పెన్నానది పరవాహక ప్రాంతంలో ఎలాంటి అనుమతులు తేకుండా ఇదివరకు రీచ్ను పొందిన గుత్తేదారుకు సంబందించిన వే బిల్లులతో యంత్రాల ద్వార వేల టన్నుల ఇసుకను తోడి ట్రిప్పర్లతో ఇతర రాష్ట్రాలకు తరలించి సొమ్ము చేసుకున్న రూ.కోట్లను రికవరీ చేసి ఇసుకాసురులపై కేసులు నమోదు చేసి అరెస్టు చేయాలని లేనిపక్షంలో గ్రామస్థులు, రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. అనంతరం రైతులు, గ్రామస్థులతో కలిసి పోలీస్స్టేషన్కు చేరుకున్న పెరుమాళ్ళ జీవానందరెడ్డి సిఐ కిరణ్కుమార్రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. దీంతో స్పందించిన సిఐ కిరణ్కుమార్రెడ్డి కేవలం పోలీసులను బ్లేయిమ్ చేయటం సబబుగా లేదని మండలంలో అక్రమ ఇసుకను నిరూ మ్లించేందుకు రాత్రి పగలు అహర్నిశలు శ్రమిస్తున్నామని తెలియజేస్తూ మీరిచ్చిన ఫిర్యాదును పరిశీలించి తగు చర్యలు చేపడుతామని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో పిజేఆర్ ట్రస్టు సభ్యులు, వంకరాజుకాల్వ గ్రామస్థులు, రైతులు పాల్గొన్నారు.

# కర్నూలులో నిర్వహించిన గర్జన సభ అట్టర్ప్లాప్

( మొదటి పేజీ తరువాయి ) పెడతామని జగన్మోహన్రెడ్డి చెప్పారని ఎవరు కాదన్నారని హైకోర్టు బెంచ్ కాకుండా హైకోర్టే పెట్టండని ఇందుకు తాము వ్యతిరేకులం కాదన్నాను. అవసరమైతే సుప్రీంకోర్టు బెంచ్ కర్నూలుకు తీసుకువచ్చిన తమకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపారు. జిల్లాలో గతంలో చంద్రబాబునాయుడు సారథ్యంలో కియా పరిశ్రమను అనంతకు తీసుకొస్తే ఆ పరిశ్రమలో దాదాపు 15వేలమంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. అమర్రాజాకంపెనీ తెలంగాణాకు తరలి వెళ్తే ఆంధ్రకు చెందిన ముఖ్యమంత్రికానీ, మంత్రులు కానీ ఏ మి మాట్లాడకపోవడం దారుణమన్నారు. 9,500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు అయ్యేది. దీంతో 5వేల మంది నిరుద్యోగులుపాధి పొందేవారన్నారు. 160 కోట్లతో అనంతపూర్లో సూపర్ స్పెషాలిటీ ఆసుప్తరినిర్మిస్తే అందులో దీర్ఘకాలిక వ్యాధులకు ట్రీట్మెంట్ అందకుండా, ఎటువంటి పరికరాలు లేకుండా సాధారణ ఆసుపత్రిలో వినియోగిస్తున్నారన్నారు. కర్నూలు సభకు ప్రజలను బస్సుల్లో బలవంతంగాతరలించాలని అయితే అక్కడికెళ్లిన ప్రజలు ఆ సమావేశంలో వారి ప్రసంగాలు వినకుండా విసుగు చెంది మధ్యలోనే వెళ్లిపోయారని అన్నారు. జగన్మోహన్రెడ్డి ఎన్ని సభలు పెట్టినా ఎన్నిరోడ్షోలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు.

## ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ది మరోమాట

( మొదటి పేజీ తరువాయి ) తీసుకొస్తే ఆ పరిశ్రమలో దాదాపు 15వేలమంది నిరుద్యోగులు ఉపాధి పొందుతున్నారన్నారు. అమర్రాజాకంపెనీ తెలంగాణాకు తరలి వెళ్తే ఆంధ్రకు చెందిన ముఖ్యమంత్రికానీ, మంత్రులు కానీ ఏ మి మాట్లాడకపోవడం దారుణమన్నారు. 9,500 కోట్లతో ఈ పరిశ్రమ ఏర్పాటు అయ్యేది. దీంతో 5వేల మంది నిరుద్యోగులుపాధి పొందేవారన్నారు. 160 కోట్లతో అనంతపూర్లో సూపర్ స్పెషాలిటీ ఆసుప్తరినిర్మిస్తే అందులో దీర్ఘకాలిక వ్యాధులకు ట్రీట్మెంట్ అందకుండా, ఎటువంటి పరికరాలు లేకుండా సాధారణ ఆసుపత్రిలో వినియోగిస్తున్నారన్నారు. కర్నూలు సభకు ప్రజలను బస్సుల్లో బలవంతంగాతరలించాలని అయితే అక్కడికెళ్లిన ప్రజలు ఆ సమావేశంలో వారి ప్రసంగాలు వినకుండా విసుగు చెంది మధ్యలోనే వెళ్లిపోయారని అన్నారు. జగన్మో హన్రెడ్డి ఎన్ని సభలు పెట్టినా ఎన్నిరోడ్షోలు చేసినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వచ్చే ఎన్నికల్లో జగన్మోహన్రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠంచెబుతారని హెచ్చరించారు.

# రైతుల పొలంలో విద్యుత్ మోటార్లకు మీటర్లు బిగిస్తే ధ్వంసం చేయండి
## - మీ వెంట నేను ముందుంటానంటూ పరిటాల సునీత రైతులకు భరోసా - సన్న బియ్యం అన్నారు.. కనీసం నాణ్యమైన బియ్యం ఇవ్వడం లేదు - మద్యపాననిషేదం అన జగన్ నాసిరకం మధ్యాన్ని ఏరులై పారిస్తున్నారు- భారీ వర్షాలు వచ్చి రైతులు పంటలను నష్టపోతే పట్టించుకునే దిక్కులేదు - ఇదేం ఖర్మ కార్యక్రమంలో పరిటాల సునీత

చెన్నేకొత్తపల్లి, డిసెంబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రైతులకు ఎన్నో కష్టాలు ఎదురవుతున్నాయని, వైసీపీ ప్రభుత్వం పొలాల్లో విద్యుత్మీటర్లకు ఈమ టర్లు బిగిస్తే వాటిని ధ్వంసం చేయడానికి మీరు సిద్దంగా ఉండాలని రైతుల కుమాజీ మంత్రి పరిటాలసునీత పిలుపునిచ్చారు. మీకోసం ముందు ఉండి దీనిపై పోరాటం చేస్తానని ఆమె స్పష్టం చేశారు. చెన్నేకొత్తపల్లి మండలం పెద్దమొగలయపల్లి గ్రామంలో ఇదేంఖర్మ-మనరాష్ట్రానికి అనే కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా గ్రా మానికి వచ్చిన మాజీ మంత్రి పరిటాల సునీతకు గ్రామస్తులు పెద్దఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రతి ఇంటికీ వెళ్లి వారు పడు తున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ప్రధానంగా నిరుద్యోగ సమస్య, రైతు లు, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీశారు. గతంలో ఉన్న సంక్షేమ కార్యక్రమాలకు, ఇప్పటి సంక్షేమ పథకాలకు ఉన్న తేడాని ఆరా తీశారు.పండుగల సమయంలో చంద్రన్న కానుకలు ఇచ్చే కార్యక్రమం ఇప్పు డుకొనసాగుతోందా అని తెలుసు కున్నారు. స్మశాన వాటిక గురించి పరి టాల సునీత దృష్టికి తీసుకురాగా.. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు ఉండటం సహజమని కాకపోతే ఇక్కడ స్మశాన వాటిక కూడా సమస్యగా మారడం బాధాకరమన్నారు. దీనిపై ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుం టామన్నారు. ఈ ప్రభుత్వంపై ప్రజలు చూపిస్తున్న వ్యతిరేకత గమనిస్తే ఖచ్చితంగా రానున్న రోజుల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించడం తథ్యమని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్ ము త్యాలరెడ్డి, రామకృష్ణారెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మాజీ మంత్రి పరిటాల సునీతకు ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

అవ్వతో మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాలసునీత

# వాల్మీకి మహర్షి స్ఫూర్తితో ఉన్నతస్థాయికి చేరాలి - జడ్పి చైర్మన్బోయ గిరిజమ్మ

అనంతపురం సిటీ, డిసెంబర్ 5 ప్రభాతవార్త

తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకై వాల్మీకి మహర్షి చేసిన కృషిని స్ఫూర్తిగా తీసుకుని ఉన్నత స్థాయికి చేరాలని శిక్షణ పొందుతున్న నిరుద్యోగులకు జడ్పి చైర్మన్బోయ గిరిజమ్మ సూచించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో వాల్మీకి ఎంప్లాయిస్ ప్రొఫిషినల్స్ వెల్ఫేర్ అసోషియేషన్ ఆధ్వర్యంలో స్తానిక రుద్రంపేటలో ఏర్పాటు చేసిన శిక్షణ శిభిర కార్యక్రమానికి జడ్పి చైర్మన్బోయ గిరిజమ్మ ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్ర మాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ వాల్మీకిమహర్షిని ఆదర్శంగా తీసుకుని వేటగాడి స్థాయి నుంచి మహర్షి స్థాయికి వాల్మీకిమహర్షి ఎదగడం, పట్టుదలను అలవర్చుకుని ఉన్న తస్థాయికి చేరాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ఉన్నత భవిష్యత త్తుకోసం ఏర్పాటు చేసిన శిక్షణ తరగతుల్లో ప్రతి వాల్మీకి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ఆమె ఆకాం క్షించారు. కార్యక్రమంలో వాల్మీకి ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనర్స్ అసోషియేషన్ అధ్యక్షులు విపి ఆదినారా యణ, ఐఎఫ్ఎస్ రిటైర్డ్ఉ ద్యోగి, సంస్థ కార్యదర్శి వీరయ్యతోపాటు పలువురు వాల్మీకి కుల సంఘం నేతలు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ శిభిర సమావేశంలో మాట్లాడు తున్న జడ్పి చైర్మన్బోయ గిరిజమ్మ

# గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్దడం, ఆరోగ్యవనం లక్ష్యం - కలెక్టర్ బసంత్కుమార్

పుట్టపర్తిరూరల్, డిసెంబర్ 05, ప్రభాతవార్త

శ్రీసత్యసాయి జిల్లాను గ్రీన్ జిల్లాగా తీర్చిదిద్ది ఆరోగ్యవనంగా మార్చడమే మన లక్ష్యమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్కుమార్ పిలుపునిచ్చారు. సోమవారం పుట్టపర్తిలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి సమీపంలో ఉన్న శ్రీ బ్రహ్మకుమారి ఆశ్రమం ఆవరణంలో ఆరోగ్యవనం మన లక్ష్యం అనే కార్యక్రమంలో కలెక్టర్తో పాటు శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్లు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ రోజు ప్రపంచ మృత్తిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని, మానవాళికి 95%ఆహారం నేల అందిస్తుంటే, 5 శాతం సముద్రాలు, నదులు మొదలైనవాటి నుండి లభిస్తో ందన్నారు. 80 శాతం జీవ వైవిధ్యం అడవుల్లోనే ఉందని, అందుకే ఏ దేశానికి ఆ దేశం కూడా తమ భూ భాగంలో మూడో వంతు అడవి ఉంటే పర్యావరణ సమతూల్యత సాధ్యమని శాస్త్రవేత్తలు చెబుతున్నారన్నారు. మన జిల్లాలో సుమారు 14శాతం అటవీ విస్తీర్ణం ఉందని, 1980 అటవీ పాలసీ ప్రకారం 30% గ్రీన్ కవర్ పెంచాలంటే కొండలు, గుట్టలు, ప్రస్తుతం ప్రభుత్వం ఇస్తున్న ఇంటి స్థలాల్లో ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తున్న భవన నిర్మాణాలు, బంజరు భూములు, దేవాదాయ భూములలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవాలని అందుకు అందరి సహకారంతో దశలవారీగా రాబోయే రెండు సంవత్సరాల్లో జిల్లాలో కోటి మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రణాళిక బద్ధంగా చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఎ.వి.రమణారెడ్డి, డ్వామా పిడి రామాంజి నేయులు,వ్యవసాయ శాఖ జెడి సుబ్బారావు, డిఆర్డిఎ పిడి నరసయ్య, ఉద్యానవన శాఖ అధికారి చంద్రశేఖర్, ఎపిఎంఐపి అధికారి సుదర్శన తదితరులు పాల్గొన్నారు.

మొక్కకు నీళ్లు పోస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్కుమార్, ఆర్జె. రత్నాకర్, ఎంపిపిలు

ఆరోగ్యవనం మనలక్ష్యం కార్యక్ర మానికి హాజరైన బ్రహ్మకుమారీలు

# విద్యాశాఖలో మండ్లి ప్రధానోపాధ్యాయుడి నిర్వాకం
## - పాఠశాలక